Title Code:T/TG/2024/0625/0392/884

# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 10

ఆదివారం, సెప్టెంబరు 21, 2025

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD

## కుర్మీల రైల్ రోకో



రాంచీ: శనివారం కుర్మీలు ఇచ్చిన రైల్ రోకో పిలుపు ప్రభావం 100కు పైగా రైళ్ల రాకపోకలపై పడింది. ఆగ్నేయ రైల్వే రాంచీ డివిజన్, తూర్పు సెంట్రల్ రైల్వే ధన్‌బాద్‌ల పరిధిలోని వేర్వేరు స్టేషన్ల పరిధిలో కుర్మీల ఆందోళన కొనసాగుతోంది. నిషేధం ఉత్తర్వులను సైతం ఉల్లంఘిస్తూ ఆందోళనకారులు పట్టాలపై బైటాయించారు. తమ కుర్మలీ భాషను రాజ్యాంగంలోని 8వ షెడ్యూల్‌లో చేర్చాలని, కుర్మీలకు షెడ్యూల్ తెగల హోదా ఇవ్వాలని వీరు డిమాండ్ చేస్తున్నారు.




# హెచ్-1బీ వీసాలకు లక్ష డాలర్లా




హైదరాబాద్, సెప్టెంబర్ 20, (వాయిస్ టుడే)

అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ మరో బాంబ్ పేల్చారు.. H1B వీసా ఫీజు ఏకంగా లక్ష డాలర్లకు పెంచేశారు. ఔను.. లక్ష డాలర్లు.. మన కరెన్సీలో దాదాపు 90 లక్షల రూపాయలు కడితేనే H1B ఇస్తారట..! అలాగే.. H1B పై వచ్చేవారికి ఏటా కనీసం లక్ష డాలర్ల జీతం ఉండాలనే నిబంధన పెట్టారు. టెక్ కంపెనీలకు ఇది పిడుగు లాంటి వార్తే..! ఇంకా క్లారిటీగా చెప్పాలంటే మన భారత్‌కు అమెరికా డోర్స్ క్లోజ్ చేసే ప్రయత్నం చేశారు ట్రంప్.. ఓ పక్క ట్రేడ్ డీల్ రచ్చ కొనసాగుతుండగానే H1B పై నిర్ణయం తీసుకోవడం పెను సంచలనంగా మారింది. హైలీ స్కిల్డ్ అయితేనే అమెరికాలో చోటు అన్నట్టుగా పాలసీ మార్చి ఇప్పుడు మన టెక్కీలపై దెబ్బకొట్టారు ట్రంప్. భారత్‌తోపాటు

(మిగతా 2వ పేజీలో)




# కాంగ్రెస్ రాష్ట్రాల నుంచి వెనక్కి వెళ్లిపోతున్న కంపెనీలు

## తెలంగాణ నుంచి ఎల్ అండ్ టీ, కర్ణాటక నుంచి బ్లాక్ బక్

హైదరాబాద్, సెప్టెంబర్ 20, (వాయిస్ టుడే)

ఒకప్పటి రోజులు కావు ఇవి. ప్రభుత్వాలు ఉద్యోగాలు కల్పించే రోజులు కావు ఇవి. మొత్తంగా చూస్తే ప్రైవేట్ కంపెనీలే చాలావరకు ఉద్యోగాలు ఇస్తున్నాయి. ఉపాధి కల్పిస్తున్నాయి. ఇక ఐటీ విస్ఫోటనం వల్ల చాలా వరకు కార్పొరేట్ కంపెనీలు అన్ని దేశాల యువతకు ఉపాధిని చూపిస్తున్నాయి. ప్రభుత్వాలు ఉద్యోగ కల్పన అనే విషయాన్ని పక్కన పెట్టి కార్పొరేట్ కంపెనీలకు ఊడిగం చేస్తున్నాయి. రాయితీలు ఇస్తూ.. భూములను కట్టబెడుతూ.. రకరకాల సౌకర్యాలు కల్పిస్తూ తరిస్తున్నాయి. అమెరికా నుంచి ఇండియా వరకు ఇదే పరిస్థితి.కార్పొరేట్ కంపెనీలు అన్ని వసతులు చూసుకున్న తర్వాతే కార్యకలాపాలు మొదలు పెడతాయి. రోడ్లు, విద్యుత్తు, నీటి సరఫరా, మౌలిక వసతులు చూసుకున్న తర్వాతే

(మిగతా 2వ పేజీలో)



# తెలంగాణ సిజేఐతో సీఎం రేవంత్ భేటీ

హైదరాబాద్ : మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ లో తెలంగాణ హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి అపరేష్ కుమార్ సింగ్ తో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భేటీ అయ్యారు. ఈ కార్యక్రమానికి న ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె రామకృష్ణారావు, సిఎం ప్రిన్సిపల్ సెక్రటరీ వి శేషాద్రి, లా సెక్రటరీ పాపి రెడ్డి, జస్టిస్ పి. సామ్ కోశి, జస్టిస్ అభినంద్ కుమార్ షావిలి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు. రాష్ట్రంలో న్యాయవ్యవస్థకు సంబంధించి మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం అంశాలపై చర్చ జరిగింది. కొత్త జిల్లాల్లో అవసరమైన చోట కోర్టు భవనాలు, మౌలిక వసతులను కల్పించడంతో పాటు సిబ్బంది నియామకం చేపట్టాలని ప్రభుత్వానికి హైకోర్టు సీజే సూచించారు. ఇందుకు సంబంధించి పలు ప్రతిపాదనలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రాధాన్యత వారీగా రాష్ట్రంలోని వివిధ జిల్లాలతో పాటు కొత్త జిల్లాలలో కోర్టులకు మౌలిక వసతుల కల్పన, సిబ్బంది నియామకం చేపట్టేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ముఖ్యమంత్రి తెలిపారు.




## మహిళలకు 41 కోట్ల 51 లక్షల వడ్డీ లేని రుణాలు

::: భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు



హైదరాబాద్, సెప్టెంబర్ 20, (వాయిస్ టుడే)

తెలంగాణలో ఫిరాయింపు ఎమ్మెల్యేలపై చర్యలకు సుప్రీం కోర్టు విధించిన గడువు సమీపిస్తోంది. దీంతో స్పీకర్ గడ్డం పసాద్‌కుమార్ వేగంగా ప్రక్రియ చేపడుతున్నారు. తాజా చర్యలు అనూహ్యమైన మలుపును తీసుకొచ్చాయి. బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లోకి మారిన ఎమ్మెల్యేలపై డిఫెక్షన్ చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలని సుప్రీంకోర్టు ఆదేశాలు జారీ చేసిన మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించింది. ఈ నేపథ్యంలో స్పీకర్ జారీ చేసిన అదనపు నోటీసులు విచారణ ప్రక్రియను వేగవంతం చేయడం రాజకీయ వర్గాల్లో చర్చలకు దారితీశాయి. 2024లో బీఆర్ఎస్‌లోని పది మంది ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరడంతో ఫిరాయింపు వివాదం మొదలైంది. ఎమ్మెల్యేలు %–% పోచారం శ్రీనివాస్ రెడ్డి (బంస్వాడ), కల్యా యాదయ్య (చేవెల్ల), ఎం. సంజయ్ కుమార్ (జగిత్యాల), బండ్ల కృష్ణమోహన్ రెడ్డి (గద్వాల), గుడెం మహిపాల్ రెడ్డి (పటాన్‌చెరు), టి. ప్రకాశ్ గౌడ్ (రాజేంద్రనగర్), అరికెపుడి గాంధీ (సేరిలింగంపల్లి), దానం నాగేందర్ (ఖైరతాబాద్), కడియం శ్రీహరి (స్టేషన్ ఘన్‌పూర్), తెల్లం వెంకట రావు (భద్రాచలం) – బీఆర్ఎస్ టికెట్‌పై

(మిగతా 2వ పేజీలో)

# రాజీనామాపై ఈటెల క్లారిటీ



హైదరాబాద్, సెప్టెంబర్ 20, (వాయిస్ టుడే)

సోషల్ మీడియా అనేది విపరీతం అయిపోయిన తర్వాత వాస్తవం ఏదో.. అవాస్తవం ఏదో తెలియడం లేదు. కాకపోతే ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు. చివరికి ఈ ప్రచారం రకరకాల చర్చలకు కారణమవుతోంది. అనేకరకాల పెడపోకడలకు దారితీస్తోంది. చివరికి జరగాల్సిన నష్టం జరుగుతోంది. ఇటువంటి సంఘటనలు ఇటీవల కాలంలో పెరిగిపోయాయి. ముఖ్యంగా రాజకీయ పార్టీల నాయకులు తమకు గిట్టని నాయకుల మీద సోషల్ మీడియా ద్వారా విష ప్రచారం చేస్తున్నారు. జనాల్లోకి ఊహాగానాలను వ్యాప్తి చేసి అసంతృప్తికరమైన వాతావరణన్ని సృష్టిస్తున్నారు.ఇటీవల కాలంలో ఈటెల రాజేందర్ కాస్త నిశ్శబ్దంగా ఉన్నారు. ఆ మధ్య కాలేశ్వరం విచారణ.. హైడ్రా కూల్చివేతల మీద తీవ్రస్వరాన్ని వినిపించారు రాజేందర్. అంతకుముందు పార్టీలో ఉన్న ఒక కీలక నాయకుడి మీద తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. చరిత్రలో తొలిసారిగా తన ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. నిశ్శబ్దంగా ఉండే రాజేందర్ ఆ సమయంలో మండే అగ్నిగుండం లాగా దర్శనమిచ్చారు. దీంతో దెబ్బకు హై కమాండ్ రంగంలోకి రావాల్సి వచ్చింది. సాధారణంగానే బోలా మనిషి మాదిరిగా ఉంటారు ఈటెల రాజేందర్. ఎవరినీ నొప్పించకుండా తన పని తాను చేసుకుంటూ పోతారు. అవసరం అంటూ తన వద్దకు వచ్చిన వారిని ఏమాత్రం నిర్లక్ష్యం చేయరు. పైగా వారికి కడుపునిండా భోజనం పెట్టి పంపిస్తుంటారు. అటువంటి ఈటల రాజేందర్ మీద ఇటీవల కాలంలో విష ప్రచారం మొదలైంది. ఆయన బిజెపికి రాజీనామా చేస్తున్నారంటూ కొంతమంది ప్రచారం చేయడం మొదలుపెట్టారు. కొన్ని యూట్యూబ్ ఛానల్స్ అయితే అడ్డగోలుగా కథనాలను

(మిగతా 2వ పేజీలో)





# సురేఖ,వివేక్‌ల పంచాయితీ

అదిలాబాద్, సెప్టెంబర్ 20, (వాయిస్ టుడే)

తెలంగాణలో ఇద్దరు మంత్రుల మధ్య కోల్డ్ వార్ నడుస్తోంది. తనకు సంబంధం లేని అటవీశాఖ అధికారులతో ఓ మంత్రి సమీక్ష నిర్వహించడం వివాదానికి దారితీసింది. తనకు తెలియకుండా తన శాఖ అధికారులతో మరో మంత్రి సమీక్ష జరపడం ఏమిటని అటవీశాఖ మంత్రి కొండా సురేఖ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. ఈ మేరకు తనకు చెప్పకుండా అటవీ శాఖ అధికారులతో వివేక్ సమీక్ష చేయడంపై ఆమె సీఎంఓకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఉత్తర తెలంగాణకు చెందిన మంత్రి వివేక్ తన నియోజవర్గంలోని అటవీ భూముల మీదుగా వెళుతున్న రహదారులకు అటవీ క్లియరెన్స్, పోడు భూముల సమస్యలపై అటవీశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఉపాధి, గనుల శాఖ మంత్రికి అటవీ శాఖతో సంబంధమేంటని కొండా సురేఖ ఆగ్రహం వ్యక్తం చేశారు. దీనిపై అటవీ శాఖ అధికారులపై మంత్రి మండిపడినట్లు తెలిసింది.చెన్నూరు నియోజకవర్గంలోని పోడు భూములకు సంబంధించి కొన్నిరోజుల క్రితం సచివాలయంలో వివేక్ సమీక్ష నిర్వహించినట్లు తెలిసింది. పీసీసీఎఫ్ సువర్ణ, ఆ సమీక్ష నిర్వహించిన మంత్రికి చెందిన జిల్లా కలెక్టర్, అటవీ శాఖ అధికారులు ఆ సమావేశంలో పాల్గొన్నట్లు తెలిసింది. ఈ విషయం మంత్రి కొండా సురేఖకు తెలియడంతో ఆమె అసహనానికి గురయ్యారు. ు మంత్రి కొండా సురేఖకు చెప్పకుండా సమీక్ష చేయడంతో వివాదం నెలకొంది. అటవీ శాఖ హెచ్‌ఓడీగా ఉన్న పీసీసీఎఫ్‌ను నేరుగా పిలవడమంటే మొత్తం శాఖకు సంబంధించిన ఉన్నతాధికారినే పిలిచినట్టు అవుతుందని కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్టు తెలుస్తోంది. జిల్లా, నియోజకవర్గానికి సంబంధించిన అంశాలైతే అక్కడి అధికారులను మాత్రమే సమావేశానికి పిలవాల్సిందని కొండా

(మిగతా 2వ పేజీలో)

# హెచ్-1బీ వీసాలకు లక్ష డాలర్లా






చైనాపై ఇప్పుడు ఈ వీసాల ప్రభావం దారుణంగా ఉండబోతోంది. అమెరికన్లను నియమించుకోండి.. అమెరికా ఫస్ట్ అంటూ ఒకటికి పదిసార్లు చెప్తున్న ట్రంప్.. H1B ఫీజు లక్ష డాలర్లకు పెంచడం ద్వారా తన ఉద్దేశం ఏంటో క్లియర్‌గానే బయటపెట్టేశారు. తాజాగా హెచ్-1బీ వీసాలకు ఏటా లక్ష డాలర్ల (సుమారు 84 లక్షల రూపాయలు) అదనపు ఫీజు చెల్లించాలన్న ఉత్తర్వులపై సంతకం చేశారు. ఇప్పుడు ఈ మార్పు ద్వారా కంపెనీలు ప్రతి వీసాకు భారీ ఆర్థిక భారాన్ని భరించాల్సి వస్తుంది. ఈ వీసా కూడా మూడు నుంచి ఆరు సంవత్సరాల వరకు మాత్రమే చెల్లుబాటవుతాయి. ఈ చర్య ద్వారా, ట్రంప్ ప్రభుత్వం విదేశీయుల రాకకు చెక్ పెట్టాలని చూస్తోంది. వాణిజ్య మంత్రి హెువర్డ్ లట్నిక్ మాట్లాడుతూ, 'ఇది అమెరికన్ యువతకు శిక్షణ అవకాశాలను పెంచుతుంది, విదేశీయులను తక్కువ జీతాలకు బదలాయించకుండా చూస్తుంది' అని చెప్పారు.కొత్త హెచ్%-%1బీ వీసా నిబంధన భారత ఐటీ నిపుణులపై తీవ్ర ప్రభావం చూపుతుంది. గతేడాది (2024) హెచ్%-%1బీ వీసాలలో 71% భారతీయులకే లభించాయి. చైనా 11.7%తో రెండో స్థానంలో ఉండగా, ఈ వీసాలు ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ డెవలపర్లు, ఇంజనీర్లు, హెల్త్‌కేర్ నిపుణులకు ఉపయోగపడతాయి. భారతీయ ఐటీ దిగ్గజాలు ఇన్ఫోసిస్, విప్రో, కాగ్నిజెంట్ వంటి సంస్థలు ఈ వీసాలపై ఎక్కువగా ఆధారపడతాయి. ఈ ఫీజు పెరుగుదల వల్ల వాటి షేర్లు 2 నుంచి 5% వరకు పడిపోయాయి. 2025 మొదటి అర్ధవార్షికంలోనే అమెజాన్ 12 వేలకుపైగా, మైక్రోసాఫ్ట్, మెటా ప్రతి ఒక్కటి 5 వేలకుపైగా వీసాలు పొందాయి. కానీ ఇకపై ఈ సంఖ్య గణనీయంగా తగ్గుతుంది. భారతీయ విద్యార్థులు, యూఎస్ విశ్వవిద్యాలయాల నుంచి గ్రాడ్యుయేట్లు కూడా ఈ వీసాల ద్వారా ఉద్యోగాలు పొందుతారు, కానీ ఈ ఫీజు వల్ల వారి అవకాశాలు పరిమితమవుతాయి. ఇది భారతీయ ఐటీ ఎగుమతులు, రెమిటెన్స్‌లపై కూడా ప్రతికూల ప్రభావం చూపవచ్చు.ట్రంప్ ప్రభుత్వం ఈ చర్యను 'అమెరికా ఫస్ట్' విధానంలో భాగంగా చూస్తోంది. వారి వాదన ప్రకారం, హెచ్%-%1బీ కార్యక్రమం విదేశీయులను తక్కువ జీతాలకు (సుమారు 60,000 డాలర్లు) నియమించడం ద్వారా అమెరికన్ కార్మికులను(లక్ష డాలర్లు పైగా) దెబ్బతీస్తోంది. లేబర్ డిపార్ట్‌మెంట్‌కు ప్రవర్తనా నియమాలను సవరించమని ఆదేశించడం ద్వారా, వీసా కార్మికుల జీతాలను పెంచి, స్థానికులకు పోటీని తగ్గించాలని లక్ష్యం. ఇది 65,000 మాములు ం 20,000 అధునాతన డిగ్రీలు వీసాల సంఖ్యను మరింత తగ్గించవచ్చు. ఎందుకంటే లాటరీ విధానం ఇప్పటికే 20% మాత్రమే ఆమోదాన్ని ఇస్తోంది. ట్రంప్ మాట్లాడుతూ, 'మనకు అత్యుత్తమ ప్రతిభలు కావాలి, కానీ అమెరికన్ యువతను మొదట ప్రోత్సహించాలి' అని స్పష్టం చేశారు. ఇది టెక్ రంగంలో ఉద్యోగాలను స్థానికులకు మళ్లించేందుకు ఉద్దేశించబడింది.ఈ విధానానికి టెక్ దిగ్గజాలు, ఎలాన్ మస్క్ వంటి నిపుణులు వ్యతిరేకిస్తున్నారు, ఎందుకంటే ఇది అమెరికా పోటీతత్వాన్ని దెబ్బతీస్తుందని వాదిస్తున్నారు. ఇమిగ్రేషన్ కౌన్సిల్ పాలసీ డైరెక్టర్ ఆరన్ రైఖ్లిన్%-%మెల్నిక్, 'కాంగ్రెస్ అనుమతి లేకుండా ఇటువంటి ఫీజులు చట్టవిరుద్ధం' అని హెచ్చరించారు. ఇప్పటికే 'గోల్డ్ కార్డ్' ప్రోగ్రామ్‌ను ప్రవేశపెట్టారు, ఇది 10 లక్షల డాలర్లు చెల్లించగల విదేశీయులకు వేగవంతమైన వీసాలు ఇస్తుంది, కానీ ఇది సామాన్య ఐటీ నిపునులకు కష్టమైంది ఈ మార్పు ఐటీ రంగంలో ఉద్యోగాలు 20-30% తగ్గించవచ్చు. భారతీయులు కెనడా, యూరప్ వంటి దేశాల వైపు మళ్లవచ్చు. మొత్తంగా, ఇది ట్రంప్ ఇమిగ్రేషన్ క్రాక్‌డౌన్‌లో మరో మైలురాయి. కానీ దీర్ఘకాలికంగా అమెరికా ఆర్థిక వృద్ధికి అడ్డంకిగా మారవచ్చు.

# కాంగ్రెస్ రాష్ట్రాల నుంచి వెనక్కి వెళ్లిపోతున్న కంపెనీలు

ఉత్పత్తి ప్రారంభిస్తాయి. ఇందులో ఏది తేడా ఉన్నా సరే కంపెనీలు వెళ్ళిపోతుంటాయి. ఒక కంపెనీ ఒక ప్రాంతం నుంచి వెళ్ళిపోయింది అంటే అక్కడ అనేక రకాల సమస్యలు ఉన్నట్టు లెక్క. ఉదాహరణకు పాకిస్థాన్ నుంచి మైక్రోసాఫ్ట్ వెళ్లిపోయింది అంటే.. అక్కడ రాజకీయ పరిస్థితులు ప్రధాన కారణం. ఒక కంపెనీ వెళ్లిపోతే ఆ ప్రాంతం మీద తీవ్రస్థాయిలో ప్రభావం పడుతుంది. ఆర్థికపరంగా, సామాజికపరంగా ఇబ్బంది ఎదురవుతుంది.కర్ణాటక రాష్ట్రంలో ప్రస్తుతం బ్లాక్ బక్ అనే కంపెనీ వెళ్ళిపోతోంది. కర్ణాటక రాష్ట్రంలోని బెంగళూరు నగరంలో రోడ్లు గుంతలు గుంతలుగా ఉండడంతో తట్టుకోలేక తాము ఈ నిర్ణయం తీసుకున్నట్టు ఆ కంపెనీ ప్రకటించినట్టు వార్తలు వస్తున్నాయి.. కేవలం ఈ కంపెనీ మాత్రమే కాదు.. చాలా కంపెనీలు బెంగళూరు నగరంలో ని రోడ్లు అద్వానంగా ఉండడంతో ఇదే బాటలో ఉన్నట్టు తెలుస్తోంది. అరగంట ప్రయాణానికి రెండు గంటల వరకు సమయం పడుతూ ఉండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారు. రోడ్ల గుంతల వల్ల అక్షరాల ప్రతి ఏడాదికి 20వేల కోట్ల నష్టం వాటిల్లుతోందని తెలుస్తోంది. ఇక వర్షం కురిస్తే రోడ్డుమీద వెళ్లడం కంటే లైఫ్ బోట్లలో ప్రయాణించడం ఉత్తమం అని అక్కడి ఉద్యోగులు భావిస్తున్నారట. పరిస్థితి ఇంత అద్వానంగా ఉన్నప్పటికీ బెంగళూరు డెవలప్మెంట్ అథారిటీ నిశ్శబ్దంగా ఉంటున్నదట.. దీంతో అన్ని కంపెనీలు బాబోయ్ మాకొద్దీ ఇండియన్ సిలికాన్ వ్యాలీ అనుకుంటూ వెళ్లిపోతున్నారట. ఇదే క్రమంలో ఆ కంపెనీలను మిగతా ప్రభుత్వాలు ఆహ్వానిస్తున్నాయట. ఎర్ర తివాచీ పరిచి స్వాగతం పలుకుతున్నాయట.తెలంగాణ రాష్ట్రంలో మెట్రో కార్యకలాపాల నుంచి తప్పుకోవాలని ఇప్పటికే ఎల్ అండ్ టి భావించింది. దీనికి సంబంధించి ప్రభుత్వానికి ఒక వర్తమానం కూడా పంపిందని వార్తలు వస్తున్నాయి.

ఎల్ అండ్ టి కంపెనీని వసూళ్ల కోసం వేధించడం వల్లే ఇలాంటి పరిస్థితి వచ్చిందని ఇప్పటికే గులాబీ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ఆరోపించారు. దీనికి తగ్గట్టుగానే మెట్రో రెండవ దశలో ఎల్ అండ్ టీ ని ప్రభుత్వం పక్కన పెట్టింది. పైకి ఆస్తులు నిర్వహణ.. ఇతర విషయాలలో ఎల్ అండ్ టీ వ్యవహార శైలి బాగోలేదని ప్రభుత్వం ఆరోపిస్తోంది. కానీ తెరపైకి మాత్రం వసూళ్ల వ్యవహారమే కారణమని తెలుస్తోంది. ఇది ఏమైనప్పటికీ దక్షిణాది రాష్ట్రాలలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్న కర్ణాటక, తెలంగాణలో రెండు కార్పొరేట్ కంపెనీలు బయటికి వెళ్లిపోవడం నిజంగానే ఆశ్చర్యాన్ని కలిగిస్తోంది. దేశవ్యాప్తంగా ఓటు చోరీ అంటూ.. ప్రభుత్వ మారాలంటూ ఆందోళన చేస్తున్న రాహుల్ గాంధీకి ఈ పరిణామాలు ఒకరకంగా గుదిబండలే.

# ఫిరాయింపు ఎమ్మెల్యేలకు కష్టాలు

గెలిచినా పార్టీ మారారు. బీఆర్ఎస్ నేతలు ఈ మార్పును ఫిరాయింపుగా భావించి చర్యలు తీసుకోవాలని స్పీకర్‌కు ఫిర్యాదు చేశారు. స్పీకర్ ఎటూ తేల్చకపోవడంతో గులాబీ నేతలు హైకోర్టు తర్వాత సుప్రీం కోర్టుకు వెళ్లారు. సుప్రీంకోర్టు జూలై 31, 2025 నాటి తీర్పులో స్పీకర్‌కు మూడు నెలల్లోపు నిర్ణయం తీసుకోవాలని ఆదేశించడంతో ప్రక్రియ వేగపడింది. ఫిబ్రవరి 2025లో మొదటి నోటీసులు జారీ అయినప్పటికీ, ఎమ్మెల్యేలు తమకు బీఆర్ఎస్‌లోనే ఉన్నామని, పార్టీ మారలేదని సమాధానాలు ఇచ్చారు. ఈ సమాధానాలు బీఆర్ఎస్ నేతలకు పంపబడిన తర్వాత, ఆ పార్టీ తరఫున జగదీశ్ రెడ్డి, కేపీ వివేకానంద, చింతా ప్రభాకర్ వంటి నేతలు రీజాయిండర్లు సమర్పించారు.ఆగస్టు 2025 చివరిలో స్పీకర్ అదనపు నోటీసులు జారీ చేసి, మరిన్ని ఆధారాలు సమర్పించమని ఆరుగురు ఎమ్మెల్యేలు %-% సంజయ్, పోచారం, కలె యాదయ్య, తెల్లం వెంకట రావు, కృష్ణమోహన్ రెడ్డి, మహిపాల్ రెడ్డిని ఆదేశించారు. ఈ నోటీసులు డిఫెక్షన్ చట్టం (10వ షెడ్యూల్) ప్రకారం విచారణను లోతుగా చేయడానికి ఉద్దేశించబడ్డాయి. స్పీకర్ అడ్వకేట్ జనరల్, సీనియర్ న్యాయవేత్తల సలహాలతో ఈ చర్య తీసుకున్నారు, ఎందుకంటే మొదటి సమాధానాలు బీఆర్ఎస్ ఫిర్యాదులకు సంతృప్తి చెయ్యలేదు. ఈ అనూహ్య చర్య రెండు కారణాల వల్ల ఆసక్తికరంగా మారింది. ఒకటి, ఎమ్మెల్యేలు కాంగ్రెస్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొన్న ఫొటోలు, విజ్ఞప్తులు వంటి ఆధారాలు. ఇవి బీఆర్ఎస్‌లోనే ఉన్నాము అనే వాదనను బలహీనపరుస్తున్నాయి. రెండు, స్పీకర్ ఈ విషయాన్ని సీల్డ్ కవర్‌లో పంపడం వల్ల విచారణ గోప్యతను కాపాడుతూ, రాజకీయ ఒత్తిడిని తగ్గిస్తోంది. బీఆర్ఎస్ నేతలు ఈ ఎమ్మెల్యేలను 'ప్రజల మండేట్‌ను ద్రోహం చేసినవారు'గా విమర్శిస్తున్నారు. ఉప ఎన్నికలకు డమాండ్ చేస్తున్నారు.మొత్తంగా ఈ పరిణామం కాంగ్రెస్‌కు సవాలుగా మారింది, ఎందుకంటే పది సీట్లు కోల్పోతే అసెంబ్లీ మెజారిటీకి ప్రభావితమవుతుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దీనిని 'సాధారణ ప్రక్రియ'గా వర్ణించినప్పటికీ, ఎమ్మెల్యేలు న్యాయ సలహాలతో సమాధానాలు ఇవ్వాలని చెప్పారు. బీఆర్ఎస్ వర్గాలు ఇది 'అనైతిక రాజకీయాలకు' బహిరంగత్వం అని వాదిస్తూ, ఈ కేసు తమ పార్టీకి మార్గదర్శకంగా మారుతుందని ఆశిస్తున్నాయి.

## ఆ అధికారిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం

### కేఆర్ఎంబీ భేటీకి సీఎం రేవంత్ హాజరు కావాలి : కల్వకుంట్ల కవిత,

హైదరాబాద్ : కృష్ణానది సగం తెలంగాణకు ప్రాణదాయనిగా ఉంది. ఉమ్మడి ఏపీలో కృష్ణానది జలాల్లో తెలంగాణ వాటా కోసం పోరాటం చేశాం. ఉమ్మడి ఏపీలో కేసు వేస్తేనే స్టే వచ్చిందని ఎమ్మెల్సీ కవిత అన్నారు. . ఇప్పుడు కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచడానికి లక్షా 30వేల ఎకరాలు సేకరించడానికి సిద్ధమైంది. 5 మీటర్ల ఎత్తు పెంచి 100 టీఎంసీల నీటిని నిల్వ చేసుకోవాలని కర్ణాటక ప్రభుత్వం భావిస్తోంది. అదే జరిగితే కృష్ణా నదిలో తెలంగాణ ప్రాంతం వాళ్ళు క్రికెట్ ఆడుకోవడం తప్ప చేసేది ఏం లేదు. కర్ణాటక ప్రభుత్వం ఆల్మట్టి ఎత్తు పెంచాలని తీసుకున్న నిర్ణయంపై మహారాష్ట్ర ప్రభుత్వం అభ్యంతరం తెలిపింది. మహారాష్ట్రలో రెండు జిల్లాలు మునుగుతాయని అక్కడి సీఎం స్పష్టంగా చెప్పారు. తెలంగాణ సీఎంకు మాత్రం మన రాష్ట్రానికి అన్యాయం జరుగుతున్న విషయం ఎందుకు తెలియటం లేదో? తెలంగాణ ప్రభుత్వం ఏం చేస్తుందో ప్రజలు గమనించాలి. పాలమూరు పులిబిడ్డ రేవంత్ రెడ్డి ఉమ్మడి పాలమూరు, కృష్ణా నది ప్రాజెక్టులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు. కాంగ్రెస్ సుప్రీం సోనియాగాంధీతో కర్ణాటక సీఎం సిద్ద రామయ్యకు ఫోన్ చేపించి ఆల్మట్టి ఎత్తు పెంచడాన్ని ఆపాలి. హైదరాబాద్ లో కృష్ణా నది బోర్డు మీటింగ్ ఉంది. ఈ సమావేశానికి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు సీఎం పాల్గొని అల్మట్టికి వ్యతిరేకంగా వాదనలు వినిపించాలి. రేవంత్ రెడ్డి అవసరం లేని వాటికి సుప్రీంకోర్టుకు వెళ్తారు. ఈ విషయంలో ఏం చేస్తారో. గ్రూప్-1 విషయంలో అవసరం లేకపోయినా రేవంత్ రెడ్డి ప్రభుత్వం డివిజన్ బెంచికి వెళ్ళింది. అల్మట్టిపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం సుప్రీంకోర్టుకు వెళ్లకపోతే జాగృతి తరపున మేము సుప్రీంకోర్టుకు వెళ్తాం. అల్మట్టి విషయంలో రేవంత్ రెడ్డి పాలమూరు పులినా? పేపర్ పులినా అనేది తేలుతుంది. బనకచర్లపై సుప్రీంకోర్టుకు వెళ్తామన్నట్లుగానే అల్మట్టిపై కూడా వెళ్తామని అన్నారు. గోదావరి నీళ్లను చంద్రబాబుకు రేవంత్ రెడ్డి అప్పగించారు. ఏపీ చీఫ్ సెక్రటరీగా పనిచేసిన ఆదిత్య నాథ్ దాస్ ను తెలంగాణ ఇరిగేషన్ సలహాదారుగా పెట్టుకోవడంతోనే ఇబ్బందులు వస్తున్నాయి. ఆయనకు తెలంగాణ మీద ఎందుకు ప్రేమ ఉంటుంది. ఆ అధికారిని తొలగించాలని డిమాండ్ చేస్తున్నాం. ముఖ్యమంత్రి ఈ విషయంలో తెలంగాణ మీద ఉన్న ప్రేమను నిరూపించుకోవాలి. అల్మట్టి ఎత్తు పెంపు నిర్ణయం కాలేదని చెప్పటం అబద్ధం. కర్ణాటక ప్రభుత్వం కేబినెట్ లో నిర్ణయం తీసుకొని రూ. 70 వేల కోట్లను కూడా దశల వారీగా విడుదల చేయనుంది. భూసేకరణకు కూడా ప్రణాళిక సిద్ధం చేశారు. అయినా కూడా నిర్ణయం కాలేదని చెబుతున్నారంటే, మహబూబ్ నగర్ వాసులకు సీఎం ద్రోహం చేస్తున్నట్టే. బీసీల విషయంలో ముఖ్యమంత్రి నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఇప్పటి వరకు ఒక్క సమీక్ష కూడా నిర్వహించలేదు. రిజర్వేషన్ల విషయాన్ని పట్టించుకోకపోతే జాగృతి ఆధ్వర్యంలో మంత్రులు, సీఎం ఇళ్లను ముట్టడిస్తాం. బీఆర్ఎస్ నుంచి వచ్చిన పదవి వద్దని స్పీకర్ ఫార్మాట్ లోనే రాజీనామా చేశాను. ఛైర్మన్ గారే డిలే చేస్తున్నారు. మళ్లీ రాజీనామా ఇవ్వమంటే ఇస్తాను.ప్రజాస్వామ్యంలో ఎవరైనా పార్టీ పెట్టుకోవచ్చు. ఎంతమంది జై బీసీ అంటే అంత త్వరగా బీసీలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పార్టీలో నాకు జరిగిన ఇబ్బందులపై సీఎం ఏమన్నారో నాకు తెలియదు. కానీ పార్టీలో నన్ను ఇబ్బందులు పెట్టారని తెలంగాణ ప్రజలకు తెలుసు. హరీష్ రావు మీడియా, బీఆర్ఎస్ సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా నాపైన దాడి చేస్తున్నాయి. గత సంవత్సరం రాజకీయ కారణాలతో బతుకమ్మను జరుపుకోలేకపోయాం. ఇప్పుడు జాగృతి ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలకు హాజరు అవుతున్నాను. స్వంత ఊరు నుంచి ఆహ్వానం వచ్చింది కాబట్టే చింతమడకకు బతుకమ్మ ఉత్సవాలకు వెళ్తున్నా. నేను చింతమడకకు వెళ్లడాన్ని రాజకీయ కోణంలో చూస్తారని తెలుసు. గత ప్రభుత్వం దసరాకు బతుకమ్మ పేరుతో చీరలు ఇచ్చింది.రేవంత్ నేను సీఎం అయితే రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని చెప్పారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చే బతుకమ్మ చీరలకు ఇందిరమ్మ పేరు పెట్టవద్దు. బతుకమ్మ పేరునే కొనసాగించాలి...లేకపోతే తెలంగాణ ఆడబిడ్డ పేరు పెట్టాలి. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక తెలంగాణ తల్లి నుంచి బతుకమ్మను దూరం చేశారు. దశలవారీగా పేర్లు మారుస్తూ...తెలంగాణ అస్థిత్వాన్ని దెబ్బతీస్తున్నారని అన్నారు..

## ఉచిత బస్సుపై బీఆర్ఎస్ దుష్ప్రచారం: సీతక్క, మంత్రి

హైదరాబాద్ : పేదల సంక్షేమానికి, మహిళా సంక్షేమానికి పార్టీ కాంగ్రెస్ పార్టీ పెద్ద పీట వేసింది. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఆధ్వర్యంలోనే పొదుపు సంఘాలు ఏర్పాటయ్యాయని మంత్రి సీతక్క అన్నారు. రుణాలు తీసుకుని లక్షల మంది లబ్ది పొందుతున్నారు. ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, పెట్రోల్ బ్యాంకులు, సోలార్ ప్లాంట్లను ఏర్పాటు చేసుకుంటున్నారు. వడ్డీ లేని రుణాలు మహిళలకు ఇప్పించి, వడ్డీ ప్రభుత్వం కడుతోంది. 95 శాతం మహిళలు సక్రమంగా తీసుకున్న ఋణాలు చెల్లిస్తున్నారు. ఉచిత బస్సు పై బీఆర్ఎస్ వాళ్ళు దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు. ఆడవాళ్ళు ఒక్క దగ్గర ఉండరు, కొట్టుకుంటారు అని మహిళలను ఇన్సల్ట్ చేస్తున్నారు.. ఆర్టీసీ బస్సు లకు మహిళలను ఓనర్లుగా మార్చాము. పెట్రోల్ బంకులు నిర్వహిస్తూ మహిళలు తమ సత్తా చాటుతున్నారు. నగరంలో 35 చోట్ల ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు నడిపిస్తున్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేసే లక్ష్యంగా సీఎం రేవంత్ రెడ్డి ముందుకెళ్తున్నారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలపై బీఆర్ఎస్ నాయకులు చేసే దుష్ప్రచారం నమ్మొద్దని అన్నారు. వైఎస్ ప్రభుత్వంలో మహిళలు కూడబెట్టిన డబ్బులను, కేసీఆర్ ప్రభుత్వం తినేసింది. ప్రస్తుతం కొన్ని మహిళా సంఘాలు డిఫాల్టర్లు గా మారడానికి గత ప్రభుత్వమే కారణం . గతంలో వాళ్ళు ఇచ్చిన బతుకమ్మ చీరలు వల్ల బిడ్డలు, భార్యలు, బంధువులు కట్టుకోలేదు. బతుకమ్మ పండగకు కూడా కాంగ్రెస్ పైన విష ప్రచారం చేసి పాట విడుదల చేశారు. పండగ ను ఉపయోగించుకుని రాజకీయ దుష్ప్రచారం చేస్తున్నారని అన్నారు.




## మహిళలకు 41 కోట్ల 51 లక్షల వడ్డీ లేని రుణాలు

### ::: భట్టి విక్రమార్క, డిప్యూటీ సీఎం

హైదరాబాద్ : హైదరాబాద్ లో గత పదేళ్లనుంచి వడ్డీ లేని రుణాలు ఇవ్వలేదు. ఇందిరమ్మ రాజ్యం వచ్చాక తిరిగి మహిళలకు వడ్డీ లేని రుణాలు ఇస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలనే ప్రణాళిక తో ముందుకెళ్తున్నాం. సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు ఇస్తామంటే అందరూ నవ్వారు. మొదటి సంవత్సరంలోనే 21 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు ఇచ్చాం. హైదరాబాద్ లో 50,764 గ్రూపులున్నాయి, ఐదు లక్షలకు పైగా సభ్యులున్నారు. త్వరలో మరిన్ని మహిళా గ్రూపులు పెంచి, వారందరికీ రుణాలు అందిస్తాం. ఈరోజు 41 కోట్ల 51 లక్షల వడ్డీ లేని రుణాలు మహిళలకు అందిస్తున్నాం. జూబ్లీహిల్స్ నియోజకవర్గంలోనే 8 వేల మంది మహిళలు లబ్ది పొందబోతున్నారు. భర్తతో పాటు భార్య కూడా కుటుంబ పోషణ చూసుకుంటుంది. చిరు వ్యాపారాలు చేసుకునే వారి నుంచి బస్సులు ఇప్పించే వరకు వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తున్నాం. భవిష్యత్ లో మహిళలు బయట ఎక్కడికి వెళ్లి రుణాలు తీసుకోవాల్సిన అవసరం లేదు. ప్రభుత్వం ఇచ్చే వడ్డీ లేని రుణాల వల్ల మహిళలు వ్యాపారస్తులుగా మారి ఆర్థికంగా నిలదొక్కుకుంటున్నారు. శిల్పారామం లాంటి ప్రాంతాల్లో మహిళా గ్రూప్ సభ్యులు షాప్స్ నిర్వహిస్తున్నారు. 150 బస్సులు ఆర్టీసీ లో మహిళలు పెట్టారని అన్నారు. త్వరలో వడ్డీ లేని రుణాలు ఇచ్చి మరో 450 బస్సులు ఆర్టీసీ లో పెట్టేలా ప్లాన్ చేస్తుంది ప్రభుత్వం. పేదలందరికీ పది లక్షల వరకు ఏ కార్పొరేట్ హాస్పిటల్ కి అయినా వెళ్ళి వైద్యం పొందేలా ఆరోగ్యశ్రీ ను తీసుకొచ్చాం. రేషన్ కార్డు దారులందరికీ సన్న బియ్యం ఇస్తున్నాం. పది సంవత్సరాలుగా ఒక్క కొత్త రేషన్ కార్డు రాలేదు. మహిళలు ఆర్థికంగా బలంగా నిలబడితే కుటుంబం బాగుంటుంది. అర్హులైన ప్రతీ ఒక్కరికీ వడ్డీలేని రుణాలు అందిస్తామని అన్నారు.

## రాజీనామాపై ఈటెల క్లారిటీ

ప్రసారం చేశాయి. ఒకానొక సందర్భంలో రాజేందర్ పార్టీ మారుతున్నారు అనే దిశగా సంకేతాలు కూడా ఇచ్చాయి. దీంతో ఈటెల రాజేందర్ రంగంలోకి రాక తప్పలేదు.తన సామాజిక మాధ్యమ ఖాతాలలో ఈటల రాజేందర్ ఒక కీలక పోస్ట్ చేశారు. తాను రాజీనామా చేస్తున్న విషయం గురించి స్పష్టత ఇచ్చారు. " మీడియా, వార్తాపత్రికలు.. ముఖ్యంగా యూట్యూబ్ ఛానల్స్ వారికి గిఫ్ట్ చేస్తున్నాను. బట్ట కాల్చి మీద వేయడం.. బురద చల్లడం మంచి పద్ధతి కాదు. నేను మాటలు మార్చను. పార్టీలు మారను. అటువంటి వ్యక్తిని కాదు. దుస్తులు ధరించిన అంత ఈజీ కాదు పార్టీ మారడం అంటే. పార్టీ మారడం అనేది జీవితంలో ఒక గొప్ప నిర్ణయం గా ఉండాలి. దానికి ఒక గొప్ప కారణం కూడా ఉండాలి. గులాబీ పార్టీ నుంచి బయటికి పంపిస్తేనే వచ్చాను. నా అంతటా నేను రాలేదు. అప్పుడు నన్ను బిజెపి దగ్గరికి తీసుకుంది. టి మారుతున్నాను అంటూ వస్తున్న వార్తలు.. చేస్తున్న ప్రచారం సరికాదు. పదేపదే నాకు శీల పరీక్ష చేయడం మంచిది కాదు. నా వ్యక్తిత్వాన్ని ఇబ్బంది పెట్టకండి. ఇకపై జరిగే ప్రచారాన్ని మీ విజ్ఞతకే వదిలిస్తున్నాను అంటూ" ఈటెల పేర్కొన్నారు. దీంతో పార్టీ మారుతున్నారు అనే ప్రచారం ఊహాగానమని.. అదంతా గాలి కొట్టుకుపోయిన పేలపిండి అని తేలిపోయింది. అయితే పార్టీలో కొంతమంది కావాలని ఈటెల రాజేందర్ కు వ్యతిరేకంగా పనిచేస్తున్నారని.. వారే ఈ రాజీనామా విషయాన్ని సృష్టించారని సోషల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది.

## సురేఖ,వివేక్‌ల పంచాయితీ





పేర్కొన్నట్టు సమాచారం. దీనిపై ఆమె సీఎం కార్యాలయానికి ఫిర్యాదు చేయడంతో వివాదం మరింత ముదిరింది. మరోవైపు సదరు మంత్రి మాత్రం తన నియోజకవర్గానికి సంబంధించిన అటవీ అంశాలు కావడం మూలంగానే ఆ అధికారులతో మాట్లాడానని వివేకా అన్నట్లు సమాచారం. మరోవైపు మంత్రి కొండా సురేఖ కాలుష్య నియంత్రణ బోర్డు అధికారుల తీరునూ తప్పుబట్టారు. కాలుష్య నియంత్రణ బోర్డుకు సంబంధించిన సమీక్షకు హాజరైన అధికారులు, సరిగా వివరాలు ఇవ్వకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పుడు అటవీ శాఖ ఉన్నతాధికారుల తీరుపైనా కొండా సురేఖ మండిపడటం చర్చనీయాంశంగా మారింది. కాగా ం సీఎం రేవంత్ దగ్గర పంచాయతీకి ఫుల్‌స్టాఫ్ పడే ఛాన్స్ ఉన్నట్లు తెలుస్తోంది

## సర్పంచ్ ఎన్నికలకు బ్రేక్

**హైదరాబాద్, సెప్టెంబర్ 20, (వాయిస్ టుడే)**

సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఈ నెల 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేమని చెప్పారు. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి ఎన్నికల నిర్వహణకు మరింత గడువు కోరుతామన్నారు.సర్పంచ్ ఎన్నికల నిర్వహణపై సీఎం రేవంత్ రెడ్డి సంచలన ప్రకటన చేశారు. ఈ నెల 30 లోపు స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించలేమని చెప్పారు. ఢిల్లీలో మీడియాతో చిట్ చాట్ చేసిన సీఎం.. హైకోర్టు ఇచ్చిన తీర్పుపై న్యాయ నిపుణులతో చర్చించి ఎన్నికల నిర్వహణకు మరింత గడువు కోరుతామన్నారు. కోర్టు తీర్పు ప్రకారం ముందుకు వెళ్తామన్నారు సీఎం రేవంత్, కాగా సెప్టెంబర్ 30లోపు ఎన్నికలు నిర్వహించాలని హైకోర్టు ఆదేశించిన సంగతి తెలిసిందే. అయితే సీఎం తాజా కామెంట్స్ తో ఇప్పట్లో సర్పంచ్ ఎన్నికలు లేవని తెలుస్తోంది. ఎమ్మెల్యేల పార్టీ మార్పుపై సీఎం రేవంత్ రెడ్డి కీలక కామెంట్స్ చేశారు. కండువా కప్పినంత మాత్రాన పార్టీ మారినట్టు కాదు కదా అని సీఎం అన్నారు. ఇవాళ కూడా తాను చాలామందికి కండువాలు కప్పానని, కప్పిన కండువాలో ఏముందో వారికే తెలియదన్నారు. ఎవరింటికైనా వెళ్తే ఏ భోజనం పెడతారో ఎలా తెలుస్తుందని సీఎం ప్రశ్నించారు. బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన ఎమ్మెల్యేల వేతనాల నుంచి రూ.5 వేలు ఇప్పటికే బీఆర్ఎస్ కు అన్నారు సీఎం రేవంత్. ఇవన్నీ టెక్నికల్ గా చూసుకుంటే వాళ్ళు ఏ పార్టీలో ఉన్నారో వారికే తెలియాలని సీఎం తెలిపారు. బీఆర్ఎస్ కు 37 మంది ఎమ్మెల్యేల బలం ఉందని అసెంబ్లీ వేదికగా హరీష్ రావు చెప్పారని రేవంత్ అన్నారు. పార్టీ మారిన ఎమ్మెల్యేల అనర్హతను స్పీకర్ నిర్ణయం తీసుకుంటారని చెప్పారు.

# యాదగిరిగుట్ట దేవస్థానంలో వర్తక సంఘం పైరవీలు

**ఉన్నతాధికారులకు భారీగా ముడుపుల చెల్లింపుకు సన్నాహాలు...**

**కొండపై ఉన్న దుకాణాల రెన్యువల్ కోసం, రాజకీయ నాయకులతో విశ్వప్రయత్నాలు...**



హైద్రాబాద్ (వాయిస్ టుడే):తెలంగాణ రాష్ట్రంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి దేవస్థానంలో వర్తక సంఘం నాయకుల హవా జోరుగా సాగుతోంది. గతంలో ఈవో గా పనిచేసిన గీతారెడ్డికి బంగారు గాజులతో పాటుగా రెండు కోట్ల రూపాయలు బహుమతిగా ఇచ్చిన విషయంపై స్థానిక పత్రికలలో ప్రచురితమై దేవాదాయ ధర్మాదాయ శాఖ ఉన్నతాధికారుల దృష్టికి చేరింది. అయినా గానీ కొండపై ఉన్న తాత్కాలిక దుకాణాల సముదాయాలను టెండర్లు జరపకుండా ఉండేందుకు వర్తక సంఘం నాయకులు విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. అందులో భాగంగా గత ప్రభుత్వ పాలనలో చేసిన ప్రయత్నాలు, పైరవీలను అనుసరించే ఆలోచనలో వర్తక సంఘం నాయకులు దారులు వెతుక్కుంటున్నారు.

యాదగిరిగుట్ట దేవస్థానంలో ఎలాంటి అర్హతలు లేకుండా ఉద్యోగాలు చేస్తున్నారనే ఆరోపణలు స్థానికుల నుంచి ఎదుర్కొంటున్న సిబ్బంది వర్తక సంఘం నాయకులతో కుమ్మక్కై దేవస్థానానికి ఆర్థికంగా నష్టానికి గురిచేస్తూ జేబులు దండుకుంటున్నారు. కొండపైన ఉన్న తాత్కాలిక దుకాణాల సముదాయాలను టెండర్ల ప్రక్రియ ద్వారా కోట్ల రూపాయలు దేవస్థానానికి సమకూరుతాయని స్థానికుల వాదనా అందుకు గాను దుకాణాల రెన్యువల్ పద్ధతిని రద్దు చేయాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. గతంలో మాదిరిగానే వర్తక సంఘం నాయకులు దుకాణాలను రెన్యువల్ చేసేందుకు దేవస్థాన ఉన్నతాధికారులకు దరఖాస్తు చేసుకున్న సంగతి బహిర్గతం కావడంతో స్థానికంగా ఉపాధి కోల్పోయిన వ్యాపారులకు మరియు టెండర్లలో పాల్గొన్నే టెండర్ దారులకు, ఔత్సాహికులకు తీవ్ర ఆగ్రహాన్ని కలిగించాయి.

దేవస్థాన పరిదిలో ఉన్న అన్ని దుకాణాలను టెండర్లు వేసి కొండపై ఉన్న తాత్కాలిక దుకాణాలను మాత్రం టెండర్లు వేయకుండా ఉండటం అందులోనూ గడువు తేదీ సమీపిస్తున్న వాటిపై దృష్టి సారించకుండా మరోవైపు టెండర్ల ఊసే లేకుండా దేవస్థాన అధికారులు వ్యవహరిస్తున్న తీరు వర్ణనాతీతంగా ఉంది. కొండపైన ఉన్న తాత్కాలిక దుకాణాలను టెండర్లు వేయడం వల్ల కోట్ల రూపాయల ఆదాయం సమకూరుతుందని అందుకు గాను తగు చర్యలు తీసుకోవాలని దేవస్థాన ఉన్నతాధికారులకు స్థానిక ప్రజలు వినతి పత్రాలు అందజేశారు. కొండపై దుకాణాలను కేవలం వర్తక సంఘం వారికి మాత్రమే కైవసం చేస్తూ దేవస్థానానికి ఆర్థికంగా నష్టం కలిగిస్తున్న అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని మరియు వర్తక సంఘం వారు కూడా టెండర్ల ప్రక్రియ ద్వారా దుకాణాలు పొందిన విషయం అధికారులు గుర్తించి అద్దె అవకాశాలు అందరికి అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని స్థానికులు, టెండర్ దారులు దేవస్థాన ఉన్నతాధికారులకు డిమాండ్ చేస్తున్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేపదే పైరవీలు చేసే వారిపై చర్యలు తీసుకుంటామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై స్థానిక ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్యకు చిత్తశుద్ధి ఉందా లేదా? అనే ప్రశ్నలు స్థానికంగా పెద్ద దుమారం రేపుతున్నాయి. అందుకు కారణం కొండపైన వర్తక సంఘం నాయకులు కాంగ్రెస్ పాలనలో మాకు మా దుకాణాల విషయంలో ఎలాంటి ఇబ్బందులూ తలెత్తవన్ని స్పష్టంగా బహిర్గతంగా చెపుతున్నారు. అందుకు స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అండదండలతో పాటు ఆధాయ పరమైన లావాదేవీలు ఉన్నట్లు స్థానిక ప్రజలలో ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇకనైనా కొండపైన ఉన్న దుకాణాల సముదాయాల విషయంలో ఎలాంటి రెన్యువల్ పద్దతులు జరపకుండా పారదర్శకంగా బహిరంగ టెండర్లు జరిపి దేవస్థానానికి ఆదాయం సమకూర్చే విధంగా ఆలయ ఈవో చర్యలు తీసుకోవాలని స్థానికులు ప్రతిపక్ష నాయకులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో ఎలాంటి ఆందోళనలకైనా సిద్దమని హెచ్చరించారు.

## మహిళా లోకానికి ఎంపీ వద్దిరాజు శుభాకాంక్షలు



బతుకమ్మ పండుగ సందర్భంగా బీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ డిప్యూటీ లీడర్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర మహిళా లోకానికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.సుమారు వెయ్యేళ్ల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఈ పండుగ తెలంగాణ సంస్కృతికి ప్రతీక అని,మన ఘనమైన సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటి చెబుతున్నదని ఒక ప్రకటనలో ఎంపీ రవిచంద్ర పేర్కొన్నారు.భాద్రపద మాసం అమావాస్య నుంచి (ఆదివారం) తొమ్మిది రోజుల పాటు మహిళలు ప్రకృతిని, గౌరీదేవిని ఆరాధించే గొప్ప పండుగ బతుకమ్మ అని ఆయన చెప్పారు. స్థానికంగా లభించే తీరొక్క పూలతో మహిళలు బతుకమ్మలను పేర్చి కులాలకు అతీతంగా పిల్లా పాపలతో కలిసి ఆడుతూ పాడుతూ ఆనందోత్సవాల మధ్య జరుపుకునే ఈ పండుగ తెలంగాణకు మాత్రమే ప్రత్యేకమైనదని ఎంపీ రవిచంద్ర వివరించారు.తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ప్రతి ఏటా ఆడబిడ్డలకు చీరలను బహుమతిగా ఇవ్వడమే కాక ఈ పండుగను ఘనంగా జరిపించి ప్రపంచవ్యాప్తంగా విశేష ప్రాచుర్యాన్ని తేవడంతో ఆక్స్ ఫర్డ్ డిక్షనరీలో కూడా "బతుకమ్మ"కు చోటు లభించడాన్ని ఎంపీ రవిచంద్ర ఈ సందర్భంగా గుర్తు చేశారు.ప్రకృతిని, దైవత్వాన్ని ఆరాధించే ఈ బతుకమ్మ వేడుకలను మహిళలు భక్తి ప్రపత్తులతో జరుపుకోవాలని అభిలషించారు.విద్యా సంస్థలకు సెలవులు రావడం, విస్తారంగా వర్షాలు కురిసి చెరువులు,కుంటలు నీళ్లతో నిండి ఉన్నందున పిల్లలు ఎటువంటి ప్రమాదాల బారిన పడకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాల్సిందిగా ఎంపీ రవిచంద్ర ప్రజలకు హితవు పలికారు.ప్రపంచంలోనే అరుదైన ఈ పూల పండుగ సందర్భంగా రాష్ట్ర వాసులతో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాలు, విదేశాలలో నివసిస్తున్న,స్థిరపడిన తెలంగాణ ఆడబిడ్డలందరికి ఎంపీ రవిచంద్ర హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.గౌరీదేవి కరుణా కటాక్షాలతో తెలంగాణ రాష్ట్రం పాడి పంటలతో సుభిక్షంగా వర్ధిల్లాలని, ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఎంపీ వద్దిరాజు మనసారా ఆకాంక్షించారు.



## స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్‌ను ఉపయోగించుకోండి: సురేష్ రెడ్డి, మాజీ కార్పొరేటర్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): సుభాష్ నగర్ డివిజన్ లో స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ పేరిట నిర్వహిస్తున్న ప్రత్యేక ఆరోగ్య కార్యక్రమాన్ని సూరారం కాలనీ లో గల పట్టణ ఆరోగ్య కేంద్రం లో ప్రారంభిస్తు, మహిళలు పిల్లలు అందరు వినియోగించుకోవాలని మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి కోరారు.ఈసందర్భంగా సురేష్ రెడ్డి మాట్లాడుతూ... కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన స్వస్థ నారీ, సశక్త్ పరివార్ అభియాన్ 15 రోజులపాటు దేశవ్యాప్తంగా ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలు , కమ్యూనిటీ హెల్త్ సెంటర్లు , ఇతర ఆరోగ్య కేంద్రాల్లో పెద్ద ఎత్తున ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తారని తెలిపారు. అలాగే మహిళలకు బీపీ, షుగర్ , స్క్రీనింగ్, నోటి క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్ స్క్రీనింగ్ టెస్టులు నిర్వహిస్తారని, యువతులకు, మహిళలకు అనీమియా పరీక్షలు నిర్వహించడంతోపాటు తగిన కౌన్సెలింగ్ అందిస్తారని పేర్కొన్నారు. క్షయ పరీక్షలతోపాటు గిరిజన ప్రాంతాల్లో సికిల్ సెల్ వ్యాధి స్క్రీనింగ్ టెస్టులు నిర్వహించడమే కాకుండా ఈ శిబిరాల్లో గైనకాలజిస్టులు, నేత్ర వైద్యులు, చర్మ వైద్యులు, మానసిక వైద్యులు, డెంటల్ డాక్టర్లు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. మహిళలంతా ఈ సేవలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శరనాజ్, స్పెషలిస్ట్ డాక్టర్ అంజలి మాధురి, ల్యాబ్ టెక్నీషియన్ బి రమేష్, ఫార్మసిస్ట్ నవీన్ మరియు ఏఎన్ఎం రాజేశ్వరి మరియు మహిళలు స్థానికులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మనవత్వం చాటుకున్న ఐడి బి ఐ బ్యాంక్ సీడ్ సపోర్టింగ్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ డెవలప్మెంట్ బ్యాంక్ ఇబ్బంది

జూబ్లీహిల్స్ 20 సెప్టెంబర్.( వాయిస్ టుడే): వెంగల్ రావు నగర్:. జవహర్ నగర్ లో ఉన్న ప్రభుత్వ పాఠశాలలో పిల్లలకు డిజిటల్ కంప్యూటర్ స్క్రీన్ మరియు ప్రింటర్ ఐడిబిఐ బ్యాంక్ అమీర్పేట్ బ్రాంచ్ ద్వారా సహాయం అందించారు.. వారు మాట్లాడుతూ పిల్లలు కూడా డిజిటల్ స్క్రీన్ లో చదువులు చెప్తే వాళ్లకు అర్థమవుతుందని తెలిపారు. గత ఏడాది యూసుఫ్ గూడా గవర్నమెంట్ స్కూల్లో బెంచ్ లు పుస్తకాలు పంపిణీ చేశామని. ఇటువంటి కార్యక్రమలు మారినో చేస్తామని డిప్యూటీ జనరల్ మేనేజర్ చంద్రమౌళి ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ శాంతాబాయి రాథోడ్ ప్రిన్సిపాల్ పద్మజ.. ఉపాధ్యాయులు సింహాచలం.. దేశ్.వినయ్ కుమార్. గుప్తా. షౌకత్ అలీ అజామ్. ఇసుఫ్.ఇతరులు పాల్గొన్నారు.

## ఘనంగా మణికొండ జిల్లా పరిషత్ & మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు



రాజేంద్ర నగర్ 21 సెప్టెంబర్ (వాయిస్ టుడే): ఆదివారం నుండే దసరా సెలవులు ప్రారంభం కానుండడంతో నేడు మణికొండ జిల్లా పరిషత్ మరియు మండల పరిషత్ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులు బతుకమ్మలు తయారు చేసి ఆడి పాడుతూ బతుకమ్మ పండుగను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మణికొండ మున్సిపాలిటీ లిమాజీ ఫ్లోర్ లీడర్ & కౌన్సిలర్ కొండకల్లా రామకృష్ణారెడ్డి హాజరై విద్యార్థులతో కలిసి బతుకమ్మ ఆడారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు సాంస్కృతిక సంప్రదాయాల ప్రాధాన్యతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నిరంజన్ , దశరథ్ నాయక్. నార్సింగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఏర్పుల కుమార్ , నాయకులు శ్రవణ్ కుమార్ , సంతోష్. ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు

## ప్రేమామృత వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణి




నాచారం (వాయిస్ టుడే): పటాన్చెరు కిర్బీ కంపెనీ వైస్ ప్రసిడెంట్ రాజ మహేంద్ర తన జన్మదిన వేడుకల్లో భాగంగా తార్నాకలోని ప్రేమామృత నిలయం వృద్ధాశ్రమంలోఁ వృద్ధులకు పండ్లు పంపిణి చేశారు. వారి ఆరోగ్య పరిస్థితి, సౌకర్యాలపై ఆశ్రమ నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. జన్మదిన వేడుకల పేరుతో హంగూ ఆర్భాటాలు చేయకుండా ఈ లాంటి వారి మధ్య సాదా సీదాగా జరుపుకోవడం ఎంతో సంతృప్తి నిచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో దక్షిణ మధ్య రైల్వే డివిజన్ డీపిఆర్ శ్రీధర్, నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ చైర్మెన్ ఆర్.కె. ప్రసాద్, ఆశ్రమం వైద్యులు డాక్టర్ కృష్ణ తదితరులున్నారు.

## నాచారం సీఐ ధనుంజయ్‌ను కలిసిన మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్



నాచారం (వాయిస్ టుడే):నాచారం పోలీస్ స్టేషన్ కు నూతన ఇన్స్పెక్టర్‌గా భాద్యతలు తీసుకున్న ధనుంజయ్ ని మర్యాదపూర్వకంగా కలసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన మేడ్చల్ అర్బన్ జిల్లా బిజెపి అధికార ప్రతినిధి పోతగాని గోపాల్ గౌడ్, చంద్రమౌళి, రాజి రెడ్డి, యోగేశ్వర్ రెడ్డి, గంధమల్ల గోపి, అన్వర్, మొర నర్సింహ రెడ్డి, వేణుగోపాల్, క్రాంతి కుమార్, మంజుల వాణి, అరుణ, పార్వతి మరియు ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## సీసీ రోడ్డు శంకుస్థాపన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నా కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 2వ డివిజన్ శ్రీ విజయ దుర్గ నగర్ కాలనీ (జీపీర్ లేఔట్) సీసీ రోడ్డు పూర్తిగా పాడువటంతో తీవ్ర ఇబ్బంది అవుతుండడంతో కాలనీ వాసులు నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి కార్పొరేషన్ ఫండ్స్ ద్వారా రూ. 38 లక్షల సీసీ రోడ్ నిర్మాణానికి మంజూరు చేయించి శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్యఅతిథులుగా పాల్గొన్నాలినియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం కాలనీ వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు కొలన్ రాజశేఖర్ రెడ్డి, జనరల్ సెక్రటరీ జీవన్ రెడ్డి, 2వ డివిజన్ అధ్యక్షులు సురగాని వీరబాబు గౌడ్, కమిటీ అధ్యక్షులు అంబారెడ్డి వంగల,రాకేష్ రెడ్డి సంకెపల్లి, మురళి, రవీందర్ రెడ్డి, సంతోష్ రెడ్డి, మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకులు మద్ది నారాయణరెడ్డి, రవీందర్ రెడ్డి, మెడ వెంకట్, ప్రశాంత్ రెడ్డి, ఆదిరెడ్డి, ఏవి రెడ్డి, విజయ్ కుమార్,సందీప్ రెడ్డి, హరీష్, జెగ్గా మధుసూదన్ రెడ్డి, సురేందర్ కుమార్, గూడూరు మురళి కృష్ణ, సుబ్రహ్మణ్యం (సుబ్బు), యుగంధర్ రెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా కైసర్‌నగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ పండుగ

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): కైసర్‌నగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. చిన్నారులు ఆటలతో, పాటలతో ఆనందంగా సందడి చేశారు. ఈ సందర్భంగా బతుకమ్మ పండుగ మహత్యాన్ని పిల్లలతో పంచుకుంటూ, బతుకమ్మ అనేది తెలంగాణ ఆడబిడ్డల ఆత్మగౌరవానికి, మన సంస్కృతి సౌందర్యానికి ప్రతీక అని గురువులు వివరించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న చందు మాట్లాడుతూ.. "బతుకమ్మ పండుగ అనేది కేవలం పూలతో ఆడుకునే పండుగ మాత్రమే కాదు, మన తెలంగాణ సాంప్రదాయాలు, ప్రకృతిపట్ల గౌరవం, సోదరభావం కలగలిపిన జీవనోత్సవం. చిన్నారులు ఇలాంటి సంస్కృతి పట్ల ఆసక్తి చూపడం హర్షించదగ్గ విషయం. పూలలా ప్రకాశించే మీ భవిష్యత్తు కూడా బతుకమ్మలాగే అందంగా వికసించాలని కోరుకుంటున్నాను" అని తెలిపారు. పాటలతో, ఆటలతో పాఠశాల ప్రాంగణం బతుకమ్మ పండుగ ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



## ఏ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత కళ్ళజోళ్ల పంపిణి

జూబ్లీహిల్స్, 20 సెప్టెంబర్ (వాయిస్ టుడే) : ఎర్రగడ్డ డివిజన్ కళ్యాణ్ నగర్ లో..ఏ కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన.. ఉచిత కళ్ళజోళ్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించిన మాజీ పార్లమెంట్ సభ్యులు వర్కింగ్ ప్రెసిడెంట్ రంజాన్ కుమార్ యాదవ్ సహకారంతో 1200 మందికి అందించారు.. 14 క్యాంపులు ఏర్పాటు చేశామని తెలిపారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న మంత్రి వివేక్ వెంకటస్వామి.. విశ్వనాథం ఆల్ ఇండియా కాంగ్రెస్ జనరల్ సెక్రెటరీ.. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ అజరుద్దీన్.. ఇతర కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## ఇందిరా మహిళా శక్తి పట్టణ స్వయం సహాయక సంఘాలకు వడ్డీ లేని రుణం కాంగ్రెస్ పార్టీ సర్కార్ తోనే సాధ్యం

జూబ్లీహిల్స్ 20 (సెప్టెంబర్ వాయిస్ టుడే ) యూసుఫ్ గూడా కోట్ల విజయభాస్కర్ రెడ్డి స్టేడియంలో తెలంగాణ రాష్ట్రంలో ఉన్నటువంటి మహిళలను కోటీశ్వరులను చేసే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టు విక్రమార్క రావడం జరిగింది. మహిళలను మహారాణులు గా చేసినటువంటి ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం , అదేవిధంగా మహిళలకు వడ్డీ లేని రుణం అందిస్తున్నటువంటి ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెప్పారు చెప్పారూ... ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు పున్నం ప్రభాకర్ సీతక్క వివేక్ వెంకటస్వామి హైదరాబాద్ మేయర్ గద్వాల విజయలక్ష్మి ఎమ్మెల్సీ బల్మూర్ వెంకట్.. టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మమ్మద్ అజరుద్దీన్.. రహమత్ నగర్ కార్పొరేటర్ సిఎన్ రెడ్డి కాంగ్రెస్ సీనియర్ లీడర్ నవీన్ యాదవ్.. తదితర సీనియర్ నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## స్మశాన వాటిక భూమి కొరకు వినతి పత్రం

హైదరాబాద్ 20 సెప్టెంబర్: ప్రజాభవన్ మంత్రి వివేక్ వెంకట్ స్వామి సాహబ్ మరియు మంత్రి పోనం ప్రభాకర్ సాహబ్ మరియు వక్ఫ్ బోర్డు చైర్మన్ అజామత్ ఉల్లా హుస్సేనీ సాహబ్ మైనారిటీ చైర్మన్ ఒబైదుల్లా కొత్వాల్ సాహబ్ మరియు ఖబ్రస్తాన్ కమిటీతో సమావేశం. శ్మశాన భూమి సమస్యపై చర్చించడానికి సభ్యులు సమావేశానికి హాజరయ్యారు. కమిటీకి హామీ ఇచ్చిన మంత్రులకు మా సమస్యను పరిష్కరిస్తారని ఆశిస్తున్నరు..



## లబ్ధిదారులకు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను అందజేసిన కొలన్ హన్మంత్ రెడ్డి

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): (కుత్బుల్లాపూర్ నియోజకవర్గం) పలువురు పేదలు గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ప్రైవేట్ ఆసుపత్రి లో చికిత్స పొందుతూ చికిత్సకు సరిపడా స్థోమత లేక కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి సంప్రదించగా వెంటనే స్పందించి రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ద్వారా శస్త్ర చికిత్స నిమిత్తం రూ. 60,000/- , ముఖ్యమంత్రి సహాయనిధి (సీఎంర్ఫ్) ని మంజూరు చేయించి నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో 132 డివిజన్ జీడిమెట్ల వాసులు మూడునూరి పుష్పవల్లి రూ . 60,000/-, చిలుకూరి యాదగిరి రూ . 60,000/-, నాగిళ్ల దివ్య రూ . 60,000/-, ప్రగతి నగర్ వాసులు జెర్మయ్య రామానంతుల రూ . 60,000/-, షేక్ హుస్సేన్ రూ . 60,000/-, తుమ్మల వెంగల్ రావ్ రూ . 60,000/-, ఎ . రామ కృష్ణ రావు రూ . 60,000/-, 126 డివిజన్ జగద్గిరిగుట్ట రూ . 20,000/-, ఎ .సరస్వతి రూ . 60,000/- సీఎంర్ఫ్ -మంజూరి పత్రాలను (చెక్కులు) అందజేశారు. అనంతరం హన్మంతన్న మాట్లాడుతూ సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల ద్వారా ఎంతో మేలు చేకూరుతుందని అలాగే అనారోగ్యం బారిన పడిన ప్రతి ఒక్కరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,పేద ప్రజల సంక్షేమ ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో 18 వ మాజీ కార్పొరేటర్ కొలన్ వీరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు పద్మ రావు, గణేష్, షేక్ షరీఫ్ మరియు తదితరులు పాల్గొన్నారు.




## మియాపూర్‌లో ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించిన ట్రాఫిక్ పోలీస్

### ఫుట్ పాత్ లపై వ్యాపారలు, సైన్ బోర్డులు, అక్రమ పార్కింగ్ కారణంగా ట్రాఫిక్ సమస్యలు, రోడ్డు ప్రమాదాలు : ట్రాఫిక్ సీఐ ప్రశాంత్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): ఫుట్ పాత్ లపై వ్యాపారం, సైన్ బోర్డుల ఏర్పాటు, అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేసి ట్రాఫిక్ సమస్యలకు కారకులైన వారిపై కఠిన చర్యలు తప్పవని మియాపూర్ ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ తెలిపారు. ఫుట్ పాత్ లపై వ్యాపార కార్యకలాపాలు, సైన్ బోర్డులు, అక్రమంగా వాహనాలు పార్కింగ్ చేయడం ద్వారా తీవ్ర ట్రాఫిక్ సమస్యలు ఏర్పడుతున్న నేపథ్యంలో శనివారం సినీ టౌన్ రోడ్డు నుండి జెపి నగర్ వరకు ఫుట్ పాత్ ఆక్రమణలను ట్రాఫిక్ పోలీసులు తొలగించారు. ఈ సందర్భంగా ట్రాఫిక్ సిఐ ప్రశాంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రజల సౌకర్యార్థం ఫుట్ పాత్ ఆక్రమణలను తొలగించామని అన్నారు. కాగా ప్రజలు పోలీసులకు సహకరించి ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా తోడ్పడాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు నవీన్, విట్టల్ రెడ్డి ఇతర ట్రాఫిక్ సిబ్బంది పాల్గొన్నారు.

# సంగారెడ్డి జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఇన్సినిరేషన్

**583-కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా దహనం: జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్.**



పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్) : సంగారెడ్డి జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లలో యన్.డి.పి.యస్. చట్ట ప్రకారం నమోదైన 20 కేసులలో సీజ్ చేయబడిన ప్రభుత్వ నిషేధిత 583-కిలోల ఎండు గంజాయి, 1.777 కిలోల ఆల్ప్రాజోలం, 980 గ్రాముల యం.డి.యం.ఎ ను చట్ట ప్రకారం కోర్టు అనుమతి తీసుకుని, జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ రోజు తేది: 20.09.2025 నాడు సంగారెడ్డి జిల్లాలోని పాశమైలారం పారిశ్రామిక వాడలలోని మెడీకేర్ పరిశ్రమలో ఇన్సినిరేషన్ ప్రక్రియ ద్వారా పర్యావరణ కాలుష్య నియంత్రణ నిబంధనలను పాటిస్తూ దహనం చేయడం జరిగిందని జిల్లా ఎస్పీ పరితోష్ పంకజ్ తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ యన్.డి.పి.యస్. యాక్ట్ లోని నియమనిబంధనల ప్రకారం జిల్లాలోని పలు పోలీస్ స్టేషన్లలో నిల్వ ఉన్న ప్రభుత్వ నిషేదిత ఎండు గంజాయి, ఆల్ప్రాజోలం, యం.డి.యం.ఎ ను ఈ రోజు దహనం చేయడం జరిగిందని అన్నారు. కొందరు అక్రమార్జనలో భాగంగా అక్రమ ఆల్ప్రాజోలం తయారీ, గంజాయి సాగు, విక్రయిస్తూ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని యువతను ప్రలోభాలకు గురి చేస్తూ మత్తులోకి లాగుతున్నారని అన్నారు. జిల్లాలో అసాంఘీక, చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలను అరికట్టడానికి జిల్లాలో స్పెషల్ టాస్క్ ఫోర్స్ టీం లను ఏర్పాటు చేయడం జరిగిందని, ఈ టిమ్స్ జిల్లా వ్యాప్తంగా విస్తృత స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తూ దాడులు చేపట్టడం జరిగిందని అన్నారు. జిల్లాలో ఎవరైనా గంజాయి, ఇతర మత్తు పదార్థాలను విక్రయించి, సరఫరా చేసినా, లేదా సాగు చేసిన కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

ఈ డ్రగ్ డిస్పోజల్ కార్యక్రమంలో ఎస్పీ గారి వెంబడి సంగారెడ్డి డిఎస్పీ సత్యయ్యగౌడ్, పటాన్ చెర్వు డిఎస్పీ ప్రభాకర్, వర్టికల్ డిఎస్పీ సురేందర్ రెడ్డి, మెడికేర్ ఎన్విరాన్‌మెంటల్ పరిశ్రమ మేనేజర్ శివారెడ్డి, డీసిఆర్బీ ఇన్స్పెక్టర్ బి.రమేష్, ఎస్-న్యాబ్ ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రావ్, పటాన్ చెరు ఇన్స్పెక్టర్ వినాయక్ రెడ్డి, భానూర్ ఇన్స్పెక్టర్ విజయ్ కృష్ణ, సంబంధిత ఎస్.హెచ్.ఓ. లు ఉన్నారు.



## “అన్నదానం కి మించిన దానం ఏది లేదు”

### రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి

### హెూప్ ఫౌండేషన్ చైర్మన్ కొండా విజయ్‌ను అభినందించిన జబర్దస్త్ ఫేమ్, రాంప్రసాద్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే):అన్నదానం కి మించిన దానం ఏది లేదనీ, హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఏంతో గొప్పదని రంగారెడ్డి గ్రంథాలయ చైర్మెన్ ఏలుగంటి మధుసూధన్ రెడ్డి అన్నారు. హెూప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 150 వ అన్నదాన కార్యక్రమం లో జబర్దస్త్ టీం సభ్యుదు రాంప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సుమారు 2000 మందికి హెూప్ వాలంటీర్లు ఏలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేపట్టారు. అన్న దాన కార్యక్రమం 150 వారాలుగా కొనసాగడం ఏంతో గొప్ప విషయమని జబర్దస్త్ ఫేమ్ రాంప్రసాద్ తెలిపారు. 2 వేల మంది ఒక పద్దతి క్రమంలో భోజన కార్యక్రమంలో పాల్గొనడం పట్ల ఫౌండేషన్ సభ్యులను అభినందించారు. ఈ సంధర్భంగా హెూప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 3 సంవత్సరాల క్రితం ప్రారంభం చేసిన అన్న సమారాధన నిరంతరం కొనసాగిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెూప్ ఫౌండేషన్ సభ్యులు, లయన్స్ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## అడిషనల్ సోలిసిటర్ జనరల్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ద్వారకానాథ్ , జ్యూడిషియల్ మెంబర్ ఆఫ్ జీఎస్టీ ట్రిబ్యునల్ తెలంగాణ వేమిరెడ్డి భాస్కర్ రెడ్డి గార్లని ఘనంగా సన్మానించిన తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్

బషీర్‌బాగ్. సెప్టెంబర్ 20 ( వాయిస్ టుడే) : జీఎస్టీ - ట్రిబ్యునల్ జ్యూడీషియల్ మెంబర్ గా నియమాకమైన వేమిరెడ్డి భాస్కర్ రెడ్డిని, అడిషనల్ సోలిసిటీ జనరల్ సుప్రీం కోర్ట్ ఆఫ్ ఇండియా ద్వారకానాథ్‌లను తెలంగాణ ట్యాక్స్ ప్రాక్టీషనర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ మేరకు టీటీపీఏ ఆధ్వర్యంలో నిజాం క్లబ్‌లొ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హైకోర్టు జడ్జ్ వాకిటి రామకృష్ణారెడ్డి, జీఎస్టీ అడిషనల్ కమిషనర్ సంయుక్తారాణి, నల్సార్ యూనివర్సిటీ పూర్వ రిజిస్టర్ డాక్టర్ కె. విద్యుల్లతా రెడ్డి పాల్గొని... “జీఎస్టీ ట్రిబ్యునల్ రోల్ ఆఫ్ టాక్స్ ప్రొఫెషనల్” అనే అంశంపై ప్రసంగించారు. న్యాయవాది అంజలి కన్వీనర్‌గా వ్యవహరించిన ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు కె. నర్సింగ్ రావు, కార్యదర్శి పి. గోపాల్, ట్రెజరర్ కె. హుస్సేన్ వల్లి, కె.వి.రమణమూర్తి, బి దుర్గాప్రసాద్ రావు, ఎస్.రామ రావు, సిహెచ్ శ్రీనివాస్, పీవీ సుబ్బారావు, సిహెచ్ నర్సిరెడ్డి, వి నాగేంద్రప్రసాద్, ఎం అమరేందర్, ఎం దయాకర్ రెడ్డి,నాగేష్ రంగి, డాక్టర్. టి రమేష్ బాబు, టీవీ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్



కుత్బుల్లాపూర్ సెప్టెంబర్ 20( వాయిస్ టుడే): కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని షాపూర్ నగర్ లో లిమాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ లి కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఇటీవలే అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన ఈగ కిష్టయ్య, ఈగ రమ, మాదాస్ విజయ, పరుశ బాలమల్లేశ యాదవ్, రూపావతి సాసుపల్లి, యేశాల కృష్ణవేణి, సింగిరెడ్డి రమాదేవి గతంలో మాజీ ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సిఎం సహాయానిధి కింద దరఖాస్తు చేసుకున్నారు. వారికి తన నివాసం వద్ద మూడు లక్షల యాభైవేల రూపాయల సిఎంఆర్ఆఫ్ చెక్కులు పంపిణి చేశారు. అనంతరం అనారోగ్య పరిస్థితులతో ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేద ప్రజలు సిఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు.. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ... సిఎంఆర్ఆఫ్ నిరుపేదలకు అండగా మారిందాన్నారు.. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజా ప్రభుత్వం ప్రజాపాలన ద్వారా బడుగు,బలహీన వర్గాలకు అండగా నిలుస్తుందని కొనియాడారు.. ప్రజాపాలనలో పేద,మధ్యతరగతి ప్రజలకు ముఖ్యమంత్రి, ఆరోగ్యశాఖ మంత్రి దామోదర్ రాజానర్సింహా కార్పొరేట్ రంగంలో వైద్యం అందించడంతో పాటు వైద్యనికి అయినా ఖర్చులు సిఎంఆర్ఆఫ్ ద్వారా పేదలకు అందించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు సిహెచ్ బుచ్చిరెడ్డి, ఈగ ఆంజనేయులు ముదిరాజ్, పెద్ద అంజి యాదవ్, బాలకృష్ణారెడ్డి, ఆరిఫ్, మక్బుల్ బాయ్, సురేష్ రెడ్డి మరియు లబ్దిదారులు, నియోజకవర్గం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో పాటు తదితరులు పాల్గొన్నారు.



## ప్రధాని మోదీ జన్మదిన సందర్భంగా స్వచ్ఛ భారత్ కార్యక్రమం

### బీజేపీ రాష్ట్ర ఓబీసీ మోర్చా కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్

శేరిలింగంపల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ 75వ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సేవా పక్వాడ లో భాగంగా బీజేపీ హఫీజ్ పేట్ డివిజన్ ఓబీసీ మోర్చా అధ్యక్షులు శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో డివిజన్ అధ్యక్షులు జితేందర్ అధ్యక్షతన శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని హఫీజ్ పేట్ డివిజన్ ఓల్డ్ హఫీజ్ పేట్ హనుమాన్ దేవాలయంలో మోదీ పేరు మీద ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ‘స్వచ్ఛ భారత్’ కార్యక్రమం లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బోయిని మహేష్ యాదవ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నిస్వార్థ సేవ, దేశాభివృద్ధికి ఆయన పడుతున్న తపన ప్రతీ కార్యకర్తకు, ప్రతీ పౌరునికి ఆదర్శనీయం అన్ని అన్నారు.మోడీ జన్మదినాన్ని వేడుకగా కాకుండా, ప్రజాసేవతో జరుపుకోవాలనే గొప్ప సంకల్పంతో బీజేపీ సేవా పక్వాడ ను నిర్వహిస్తుందని అన్నారు. పరిశుభ్రత ఉన్నచోటే ఆరోగ్యం, అభివృద్ధి ఉంటాయని ప్రధాని మోదీ ఇచ్చిన స్వచ్ఛ భారత్ పిలుపును స్ఫూర్తిగా తీసుకుని, అన్ని ప్రాంగణాన్ని శుభ్రపరచడం ద్వారా ప్రతి ఒక్కరికి పరిశుభ్రతపై అవగాహన పెరుగుతుంది అన్ని అన్నారు. మోదీ నాయకత్వంలో దేశం అన్ని రంగాలలో పురోగమిస్తోందని, ఆయన ఆయురారోగ్యాలతో దేశానికి మరిన్ని సేవలు అందించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ రమణయ్య,రవి గౌడ్,శ్రీధర్ గౌడ్, శ్రీశైలం,సత్యనారాయణ, బాబు రెడ్డి, జగన్ గౌడ్,రాజు ముదిరాజ్, సురేష్, పవన్,పాలం శ్రీను, సుబ్బారావు, రామారావు, మునిగొండ నవీన్,రాజు,మనోజ్,దేవేందర్ దాస్, నవీన్, నాయకులు,కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండమడుగు గ్రామాన్ని సందర్శించిన పెప్సీ కంపెనీ సీఈవో రామన్ లఘుర్త



హైద్రాబాద్ (వాయిస్ టుడే): పెప్సీ కంపెనీ సీఈవో రామన్ లఘుర్త అమెరికా నుంచి వచ్చి బీబీనగర్ మండలంలోని కొండమడుగు గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా కొండమడుగు గ్రామస్తులై నటువంటి ఉల్సి లావణ్య ప్రసాద్ కుటుంబ సమేతంగా ఆయనను కలిశారు. అనంతరం ఆయనను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు అభిశ్రీ, హేమంత్ పాల్గొన్నారు.




## కరాటేలో అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థుల ఘన విజయం

సికింద్రాబాద్/మేడిపల్లి, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): నాచారంలో ఉన్నటువంటి ఎకడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ విద్యార్థులు బోడుప్పల్ లో జరిగిన కరాటే విస్సై కరాటే కప్ 29వ జాతీయ ఓపెన్ ఛాంపియన్‌షిప్ పోటీలలో ఘన విజయం సాధించారు. పాఠశాల గౌరవ డైరెక్టర్ శివ కుమార్,ప్రధాన ఉపాధ్యాయురాలు నిశాంత్ అంజుమ విద్యార్థులకు సర్టిఫికెట్స్, మెడల్స్, ఓవరాల్ ఛాంపియన్షిప్ ని విద్యార్థులకు అందజేసి అభినందించారు. కరాటే గ్రాండ్ మాస్టర్ అయినటువంటి మల్లికార్జున గౌడ్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరిగాయి. పాఠశాల కరాటే మాస్టర్ అయినటువంటి విగ్నేష్ విద్యార్థులను అత్యంత నైపుణ్యతతో పోటీలకు తయారు చేశారు. విద్యార్థులు ఈ పోటీలలో తమ ప్రతిభను చాటి తమ సత్తాను నిరూపించుకున్నారు.



## రామంతపూర్ చిన్న చెరువులో బతుకమ్మ నిమజ్జన ఏర్పాట్లకు కృషి చేయాలని డీసీకి వినతి

### - రామంతాపూర్ కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు

ఉప్పల్ (వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ సంప్రదాయాలకు, సాంస్కృతిక విలువలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగ సంబరాలను రామంతపూర్ చిన్న చెరువులో నిర్వహించేందుకు కావలసిన సదుపాయాలపై శనివారంరోజు ఉప్పల్ డిప్యూటీ కమిషనర్ ని కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్రావు,డివిజన్ మహిళా మోర్చా అధ్యక్షురాలు తాల్లా మంగా, జిల్లా మహిళా మోర్చా నాయకురాలు అంబటి భాగ్యలక్ష్మి కలిసి వినతి పత్రం సమర్పించారు. గత 20 సంవత్సరాలుగా ఉప్పల్ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఎన్.వి.ఎస్.ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో నిరంతరాయంగా జరుగుతున్న బతుకమ్మ సంబరాలు ఈ ఏడాది కూడా అంగరంగ వైభవంగా నిర్వహించాలని కమిటీ నిర్ణయం తీసుకుంది. మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడుతూ చిన్న చెరువులో బతుకమ్మ పండుగ జరుపుకునేందుకు తగిన సదుపాయాలు కల్పించాలని వారు విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భంగా డిప్యూటీ కమిషనర్ గారు స్పందిస్తూ, చిన్న చెరువులో బతుకమ్మ పండుగ ఏర్పాట్లను తక్షణమే చేపట్టాలని డి.ఇ. నాగమణి కి ఆదేశాలు జారీ చేశారు.

## పటేల్ గూడా కిష్టారెడ్డి పేట్ గ్రామాల్లో విజయదశమి విజయోత్సవ ఆయుధ పూజా కార్యక్రమం




వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : అమీన్పూర్ మండలం పటేల్ గూడా బిహెచ్ఎల్ మెట్రో కాలనీలో పంచముఖి హనుమాన్ దేవాలయం ఆవరణలో మరియు కిష్టారెడ్డిపేట్ దుర్గానగర్ కాలనీ ఎలైట్ అపార్ట్మెంట్లో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (RSS) ఆధ్వర్యంలో విజయదశమి ఉత్సవం, ఆయుధ పూజా కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హిందూ బంధువులు, ఆర్ఎస్ఎస్ స్వయం సేవకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అమీన్పూర్ బిజెపి మండల అధ్యక్షులు ఈర్ల రాజు ముదిరాజ్ హాజరై స్వయంగా ఆయుధ పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఈర్ల రాజు ముదిరాజ్ మాట్లాడుతూ.. "విజయదశమి పండుగ మన సమాజానికి ఐక్యత, ధర్మపాలనకు ప్రతీక. మనం అందరం కలసి సమాజంలో మంచి విలువలను కాపాడుకోవాలి. ధర్మమే గెలుస్తుందనే సత్యాన్ని ఈ పండుగ గుర్తు చేస్తుంది. యువతలో దేశభక్తి, సేవాభావం పెంపొందించుకోవడం చాలా ముఖ్యం" అన్నారు. పటేల్ గూడా కిష్టారెడ్డి పెట్ గ్రామాల పరిధిలో వివిధ కాలనీలో గల హిందూ బంధువులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని విజయదశమి ఆయుధ పూజ ఉత్సవాన్ని విజయవంతం చేశారు. ఈ కార్యక్రమంలో అమీన్పూర్ మండల వివిధ కాలనీవాసులు గ్రామ పెద్దలు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్లో పర్యటించిన ఎంపీ ఈటెల

### సమస్యలను వివరిస్తున్న ఏనుగుల తిరుపతి కాలనీవాసులు



కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): ఓల్డ్ బోయిన్పల్లి డివిజన్ లో గల శ్రీ సాయి నగర్ ఎంక్లేవ్ లో స్థానిక ప్రజలు మరియు భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకుడు ఏనుగుల తిరుపతి ఆహ్వానం మేరకు మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యుడు ఈటల రాజేందర్ డివిజన్ లోని పలు కాలనీలో పర్యటించారు ఈ సందర్భంగా కాలనీవాసులు డ్రైనేజ్ సమస్య మరియు వర్షం పడితే కాలనీలోని రోడ్లన్నీ వర్షం నీరుతో నిండిపోయి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్టు కాలనీవాసులు తెలియజేశారు వెంటనే ఎంపీ జోనల్ కమిషనర్ కు మరియు జిహెచ్ఎంసి,విద్యుత్తు అధికారులు డి ఈలు, మరియు కంటోన్మెంటు సీఈఓ లతో మాట్లాడి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం కాలనీవాసులతో మాట్లాడుతూ డివిజన్ లో ఏ సమస్య వచ్చినా నా దృష్టికి తీసుకురావాలని అన్నారు . గౌరీ నగర్ లో 20 లక్షల ఎంపీ నిధులు మంజూరు చేయడం జరిగిందని కాలనీవాసులకు తెలియజేశారు డివిజన్ అభివృద్ధి కోసం సాయి శక్తుల కృషి చేస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకుడు కంటెస్టెడ్ కార్పొరేటర్ ఏనుగుల తిరుపతి మరియు బిజెపి సీనియర్ నాయకులు ఎక్స్ ఎంపీపీ చంద్రశేఖర్ యాదవ్, మాణిక్ రెడ్డి మహిళా నాయకురాలు సుజాత, శేఖర్ హర్జిత్ సింగ్ అజయ్, కపిల్ కాలనీ అసోసియేషన్ అధ్యక్షులు భార్గవ్, మనీష్ మరియు కాలనీవాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులకు టింకుగౌడ్ సన్మానం

కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): న్యూ బోయిన్పల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు టింకు గౌడ్ ఉపాధ్యాయ బృందాన్ని ఘనంగా శాలువలతో సత్కరించి పూల బొకే లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురువులను సత్కరించే అవకాశాన్ని కల్పించిన పాఠశాల అధ్యాపకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు అలాగే బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించుకోవాలని విద్యార్థులకు సూచించారు. పదవ తరగతి చదువుకుంటున్న విద్యార్థులను కలిసి శ్రద్ధగా చదువుకొని మంచి ఉత్తీర్ణత సాధించి పాఠశాలకు గొప్ప పేరు ను తీసుకురావాలని ఆయన ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులకు బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించుకోవాలని సూచించారు. పాఠశాల అధ్యాపకులకు విద్యార్థులకు అందరికీ ముందుగా దసరా పండగ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులు విద్యార్థులు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# గీతంలో ఘనంగా హౌస్ కీపర్స్ వారోత్సవాలు

## పలు పోటీల విజేతలకు బహుమతులు, ఉత్తమ పనితీరుకు అవార్డుల ప్రదానం

వాయిస్ టుడే న్యూస్ పటాన్ చెరు : హైదరాబాదు, గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని ఆతిథ్య విభాగం సెప్టెంబర్ 14 నుంచి 20వ తేదీ వరకు అంతర్జాతీయ హౌస్ కీపర్స్ వారోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించింది. ప్రాంగణాన్ని పచ్చగా, పరిశుభ్రంగా, ప్రతిరోజూ స్వాగతించేలా చేసే వెలుగులోకి రాని హీరోలయిన హౌస్ కీపింగ్ సిబ్బంది అంకితభావం, కృషిని గుర్తించి, వారిని సముచిత రీతిలో సత్కరించింది. తరచుగా తెరవెనుక పనిచేసే హౌస్ కీపింగ్ నిపుణులు ప్రాంగణంలో నిజమైన సూపర్ హీరోలు. ఆయా ప్రదేశాలను పరిశుభ్రంగా ఉంచడం, స్థిరత్వాన్ని ప్రోత్సహించడం, విద్యార్థులు, అధ్యాపకులు, సిబ్బంది.. ఇలా అందరూ వృద్ధిలోకి వచ్చే వాతావరణాన్ని సృష్టించడంలో వారు అలుపెరగని సేవలను అందిస్తుంటారు. గీతంలో పనిచేసే హౌస్ కీపింగ్ సిబ్బంది అంకితభావం, నిత్యం ఓపికగా చేసే పనికి కొంత విరామం ఇచ్చి, ఒక మధుర జ్ఞాపకంగా నిలిచేలా ఈ వారోత్సవాలు పనిచేశాయి.




ఈ సందర్భాన్ని గుర్తుంచుకోవడానికి, హౌస్ కీపింగ్ సిబ్బందిలో నిబిడీకృతంగా ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి ఆకర్షణీయమైన పోటీలు, థీమ్ ఆధారిత సవాళ్లను నిర్వహించారు. మ్యూజికల్ చైర్స్, ఇన్ అండ్ అవుట్, బకెట్ బాల్, బిస్కెట్ బాల్, వాటర్ రీఫిల్లింగ్, బెలూన్ బ్రేకింగ్, పేపర్ కప్, బెడ్ మేకింగ్ పోటీలు వంటి సరదా కార్యకలాపాలు ఈ వేడుకలకు మరింత వన్నె తేవడంతో పాటు, వారి ఉత్సాహాన్ని రెట్టింపు చేసి, ఇతరులతో స్నేహ భావాన్ని పెంపొందించాయి.

సేవా మైలురాళ్ళు, సంవత్సరాల అంకితభావం, అత్యుత్తమ సహకారాలను గుర్తించే అవార్డుల ప్రదానోత్సవంతో ఈ వేడుకలు విజయవంతంగా ముగిశాయి. అసాధారణ సేవలను అందించిన వారికి 'ఈ యేడాది ఉత్తమ పనితీరు కనబరచినవారు' పేరిట ప్రత్యేక అవార్డులను కూడా ప్రదానం చేశారు. గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్. రావు, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, ఆతిథ్య విభాగం-క్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ విజేతలను సత్కరించడంతో పాటు హౌస్ కీపింగ్ బృంద పనితీరు, అవిశ్రాంత కృషిని బహుధా ప్రశంసించారు.



## బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయ అభివృద్ధి పనులపై మంత్రి దామోదర్ రాజనర్సింహతో చర్చించిన కాట శ్రీనివాస్ గౌడ్

పటాన్ చెరు(వాయిస్ టుడే న్యూస్): గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి గ్రామంలో ఉన్న శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవస్థానం అభివృద్ధి పనులపై పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్ మంత్రి దామోదర్ రాజనర్సింహని కలిశారు. దేవాలయ అభివృద్ధి పనులకు కావలసిన సదుపాయాలపై చర్చించి, తక్షణ చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్ ప్రతాపరెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, గుమ్మడిదల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నర్సింగ్ రావు, జిన్నారం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వడ్డె కృష్ణ, మాజీ ఎంపీటీసీ గోవర్ధన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## మంజీర హై స్కూల్'లో దసరా మరియు బతుకమ్మ సంబరాలు

### సాంస్కృతిక నృత్యాలతో అలరించిన చిన్నారులకు అభినందనలు

పటాన్ చెరు (వాయిస్ టుడే న్యూస్): సంవత్సర కాలంలో వచ్చే ప్రతి పండుగను దాని ప్రత్యేకతను విద్యార్థులు తమదైన శైలిలో ఏర్పాటు చేసిన స్టాల్స్ ను వీక్షించారు. తెల్లాపూర్ మున్సిపల్ ముత్తంగి గ్రామ పరిధిలోని మంజీరా హై స్కూల్ లో దసరా సంబరాలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యం.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పటాన్ చెరు మాజీ జెడ్పీటీసీ గడీల శ్రీకాంత్ గౌడ్, ముత్తంగి గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దసరా ఉత్సవాలను పురస్కరించుకుని ప్రతి ఒక్కరికి దసరా బతుకమ్మ మరియు దేవి నవరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. మంజీర హై స్కూల్ డైరెక్టర్ జగన్ మోహన్ గత 37 సంవత్సరాలుగా ఎంతో మంది విద్యార్థులను ఉత్తీర్ణులను చేశారని తాను కూడా ఇక్కడే చదువుకున్నానని గుర్తుచేశారు. విద్యార్థులకు విద్యతో పాటు మన సంస్కృతి సంప్రదాయాలను అలవరుచుకునే విధంగా ఇంత చక్కటి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన పాఠశాల యాజమాన్యానికి ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు. సంవత్సర కాలంలో ఎన్ని పండుగలు ఉంటాయో వాటన్నిటికీ సంబంధించిన స్టాల్స్ ను మరియు ప్రతి పండుగకు ఉండే ప్రత్యేక వంటకాలను కూడా ప్రతి ఒక్కరికి కనులకు కట్టినట్టు ఏర్పాటు చేసిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో మంజీరా హై స్కూల్ డైరెక్టర్ జగన్ మోహన్ ప్రిన్సిపల్ రేవతి మరియు పటాన్చెరు మాజీ జెడ్పిటిసి శ్రీకాంత్ గౌడ్ ముత్తంగి గ్రామ మాజీ సర్పంచ్ ఉపేందర్, మేరాజ్ ఖాన్, రామకృష్ణ స్థానిక నాయకులు నాయకులు,పాఠశాల ఉపాధ్యాయులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు



## రంగారెడ్డి నగర్ డివిజన్ గాంధీ నగర్ ఐలా నూతన కార్యవర్గం సభ్యులుకు అభినందనలు తెలిన ఎమ్మెల్యే కెపి.వివేకానంద్

కుత్బుల్లాపూర్ సెప్టెంబర్20(వాయిస్ టుడే): 127 రంగారెడ్డి నగర్ డివిజన్ "గాంధీ నగర్ ఐలా" నూతన కార్యవర్గం సభ్యులు పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ మాట్లాడుతూ గాంధీ నగర్ పారిశ్రామికవాడ నూతన కార్యవర్గం సభ్యులకు నా అభినందనలు. పారిశ్రామిక వాడలోని మౌళిక వసతుల కల్పనకు, అభివృద్ధికి నా మద్దతు ఎప్పుడూ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐలా ఛైర్మన్ పి. స్వామి గౌడ్, కార్యదర్శి వి. రవీందర్ రావు, సంయుక్త కార్యదర్శి టి.సుధాకర్, సభ్యులు వై.జగదీష్, ఎం.సురేష్, అఖిల్, శివకుమార్ తయాల్, శివార్జున్, భద్రుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## యువత క్రీడల్లో రాణించాలి : కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్

కంటోన్మెంట్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): కంటోన్మెంట్ నియోజకవర్గ పరిధి బొల్లారం లోని కంటోన్మెంట్ పబ్లిక్ గ్రౌండ్స్ లో గార్డెన్ ఫుట్ బాల్ క్లబ్ ఆధ్వర్యంలో ఛాంపియన్స్ కప్ సీజన్-1 టోర్నమెంట్ ను శనివారం నిర్వహించారు.కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీగణేష్ ఫైనల్ మ్యాచ్ ను తిలకించి టోర్నమెంట్ విజేతలకు మరియు బ్రాలర్స్ టీం కు ట్రోఫీ తో పాటు 10 వేల నగదు బహుమతి,రన్నర్స్ బ్లూ ప్లేస్ టీంకు ట్రోఫీతో పాటు 5 వేల నగదు బహుమతులతో పాటు ఉత్తమ ప్లేయర్,ఉత్తమ స్ట్రైకర్,ఉత్తమ డిఫెండర్ ట్రోఫీలను ప్రధానం చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ యువత క్రీడల్లో రాణించాలని, క్రీడలు ఆరోగ్యానికి కూడా ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని,యువత చెడు మార్గంలో వెళ్ళకుండా ఇలాంటి టోర్నమెంట్ లు నిర్వహించిన నిర్వాహకులను ప్రత్యేకంగా అభినందించారు .ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కన్నన్ నర్సింహన్,కదిర్వన్, జయప్రకాష్,వేణు గోపాల్ రెడ్డి,రామ్,ప్రేమ్, శ్యామ్,హయత్ తదితరులు పాల్గొన్నారు.





## ప్రమాదాల ప్రజల ప్రాణాలను కాపాడండి

**కూకట్‌పల్లి జోనర్ కమిషనర్ అపూర్వ చౌహాన్‌కు జనసేన నేతల వినతి**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే) కూకట్ పల్లి నియోజకవర్గం మూసాపేట్ డివిజన్ లోన్ ఉన్న గూడ్స్ షెడ్ రోడ్డు సరైన డివైడర్ లేకపోవడం వల్ల ప్రతిరోజు ప్రమాదాలు జరుగుతున్నా, పెద్ద ప్రమాదం జరిగి ప్రాణాపాయం అయ్యేంతవరకు ఎదురుచూడకుండా తక్షణమే ప్రమాదాల సమస్యను పరిష్కరించాలని జనసేన పార్టీ కార్యకర్తలు జోనల్ కమిషనర్ అపూర్వ చౌహాన్ ను కలిసి వినతి పత్రం అందిందేశారు. అందుకు వెంటనే జోనల్ కమిషనర్ సానుకూలంగా స్పందించి అక్కడ ఒక డ్రైవ్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు నాగేంద్ర , వెంకటేశ్వరరావు, కొల్లా శంకర్, వేముల మహేష్, పండుగ సూర్య , రామకృష్ణ, శ్రీనివాస్, దుర్గా తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా బతుకమ్మ సంబరాలు

**వడ్డేపల్లి యామిని**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని బతుకమ్మ వేడుకల్లో భాగంగా శనివారం గౌరమ్మ ను భక్తి శ్రద్ధలతో పూలతో పూజిస్తామని, తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను పూలనే పూజించే గొప్ప పవిత్రమైన పండుగ బతుకమ్మ అని వడ్డేపల్లి యామిని అన్నారు. ఈ నేపథ్యంలో కూకట్ పల్లిలో శనివారం జరిగిన బతుకుకమ్మ వేడుకల్లో ఆమె మహిళలంతా కలిసి పాల్గొన్నారు. అనంతరం యామిని మాట్లాడుతూ బతుకమ్మ బతుం "మ్మ ఉయ్యాలో అంటూ తెలంగాణలో పూలను పూజించే సంప్రదాయమైన పండుగ బతుకమ్మ అని, కుల, మత, వర్గ భేదాలు లేకుండా అందరూ కలిసి మెలిసి ఘనంగా జరుపుకునే పండుగ బతుకమ్మ పండుగ అన్నారు.

## ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా బాధ్యతలు స్వీకరించిన డా. బొల్లెపల్లి కుమార్

యాదాద్రి భువనగిరి ( వాయిస్ టుడే ప్రతినిధి ):- యాదాద్రి భువనగిరి జిల్లా కోర్టులో ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాదిగా నియమితులైన డా. బొల్లెపల్లి కుమార్..రాష్ట్ర ప్రభుత్వ న్యాయశాఖ ద్వారా వచ్చిన ఉత్తర్వులను శనివారం రోజు జిల్లా కలెక్టర్ హనుమంతరావుకు సమర్పించిన అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి జయరాజు ఆధ్వర్యంలో అధికారికంగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా డా. కుమార్ మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా ప్రజా సంఘాల నాయకుడిగా,అనాజిపురం గ్రామ సర్పంచిగా,16 సంవత్సరాలుగా న్యాయవాద వృత్తిలో ఉంటూ అనేక ప్రజలకు సంబంధించిన సమస్యలపైన పరిష్కారం కోసం కృషి చేశానని,చట్టపరంగా కూడా కోర్టులో పరిష్కారం కోసం నా వంతు ప్రయత్నం చేశానని తెలిపారు. ప్రభుత్వం నామీద నమ్మకముతో నాకిచ్చిన అవకాశాన్ని ప్రభుత్వానికి, ప్రజలకు వారధిగా.. సారధిగా ఉంటూ అన్ని రకాల సమస్యలను పరిష్కారం దిశగా నిరంతరం.. నా వంతు బాధ్యతగా కృషి చేస్తానని.. అందుకు అన్ని వర్గాల ప్రజలు కూడా తగిన సహకారం అందించాలని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది, యాదాద్రి భువనగిరి బార్ అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి డా. బొల్లెపల్లి కుమార్ ప్రజలను కోరారు.



యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణంలోని ప్రభుత్వ ఐటిఐ కాలేజీలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య సర్టిఫికెట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం.

- యాదాద్రి భువనగిరి (వాయిస్ టుడే ప్రతినిధి )

# అమ్మాయిల చదివే సాధికారతకు మూలం

### తెలంగాణ హై కోర్ట్ రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ జి. రాధా రాణి

సికింద్రాబాద్, సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): అమ్మాయిలు తన కాళ్లపై తాము నిలబడి స్వతంత్ర నిర్ణయాలు తీసుకోవాలంటే దానికి ప్రధానమైన ఆయుధం చదువే నని తెలంగాణ హైకోర్ట్ రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ జి.రాధా రాణి అన్నారు. తెలంగాణ బాలోత్సవం ఆధ్వర్యంలో బాలికా సాధికారికత బ్రోచర్ లాంచింగ్ కార్యక్రమం సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా

వివిధ పాఠశాలల నుండి వచ్చిన విద్యార్థులు బాలిక సాధికారతపై స్క్రిప్టులు గీతాలాపన నృత్య ప్రదర్శనలు చేసి అలరింపజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ హై కోర్ట్ రిటైర్డ్ జడ్జ్ ,జస్టిస్ జి. రాధా రాణి, సినిగేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, విజ్ఞాన దర్శిని అధ్యక్షులు టి.రమేష్ ,ఉమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి డాక్టర్ లావణ్య పాల్గొని మాట్లాడారు.తెలంగాణ హై కోర్ట్ రిటైర్డ్ జడ్జ్ జస్టిస్ జి. రాధా రాణి మాట్లాడుతూ అమ్మాయిలు,చట్టాలను, తమ హక్కులను ఉపయోగించుకొని ఎదురవుతున్న సమస్యలను అధిగమించాలంటే చదువు ప్రధానమైన ఆయుధమని అన్నారు. ఇప్పటికీ అనేకమంది మహిళలు అంతర్జాతీయంగా పేరు ప్రఖ్యాతులు గాంచిన వారు అనేకమంది ఉన్నారని తెలిపారు. రాజకీయాల్లో, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంలో, కళల్లో, సామాజిక సేవలో నిష్ణాతులు ఉన్నారని తెలిపారు. సావిత్రిబాయి పూలే మహిళలకు చదివే ప్రధాన కారణమని అహర్నిశలు శ్రమించిన గొప్ప మహిళా అన్నారు. కల్పనా చావ్లా, సునీత విలియమ్స్, మలాలా యూసుఫ్ జాయ్ వంటి వారిని ఆదర్శంగా తీసుకోవాలని సూచించారు.స్వయంసాధికారత సాధించడానికి నేటి అమ్మాయిలు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉమెన్ సేఫ్టీ వింగ్ డిసిపి డాక్టర్ లావణ్య మాట్లాడుతూ అమ్మాయిలు చిన్నప్పటి నుంచి అంచలంచలుగా ఎదుగుతూ అనేక సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ఆ సమస్యలకు మూలం ఇంటి పరిస్థితుల్లోనే



ఉంటుందని అన్నారు. నేడు చాలా ఇండ్లలో సొంత బంధువుల నుంచి అన్నదమ్ముల నుంచి అగత్యాలకు బాధితులు అవుతున్నారని తెలిపారు. చాలామంది చదువుకోవడానికి వెళుతున్న దారిలో ఆకతాయిలకు, కొంతమంది ఆటో డ్రైవర్లకు, అక్కడక్కడ స్థానిక సిబ్బందికి బలవుతున్నారని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో కేవలం అమ్మాయిలే కాకుండా అక్కడక్కడ అబ్బాయిలు కూడా బలాత్కారాలకు గురవుతున్నారని అన్నారు. ఈ విషయాలు బయటకు పొక్కితే ఇంకా ఏ ప్రమాదం జరుగుతుందోనని భయపడుతూ ఇంట్లో తల్లిదండ్రులకు కూడా చెప్పకుండా మళ్ళీ మళ్ళీ అలాంటి ప్రమాదాలను ఎదుర్కోవాల్సి వస్తుందన్నారు. ఏ చిన్న ప్రమాదం వచ్చిన తల్లికి చెప్పాలని, లేదా తమ కోసం అనేక చట్టాలు ఉన్నాయని, 100, 1098, 181 వంటి ఫ్రీ కాల్స్ హెల్ప్ లైన్ లను అందుబాటులో పెట్టారని వాటిని ఉపయోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని సూచించారు.

సినీ గేయ సుద్దాల అశోక్ తేజ మాట్లాడుతూ నేటి అమ్మాయిలు తమ కాళ్ళపై తాము ధైర్యంగా ఎదగాలంటే, ఎవరికివారు సాధికారతను సాధించాలంటే అన్నిటికంటే ముందు మీతో మాట్లాడుతున్న ఎదుటివారిని గమనించాలని వారి చూపు, వారి, పిలుపు ,ప్రేమ ఆప్యాయతను కనబరుస్తుందా, ఆకలిని కనబరుస్తుందా గమనించాలన్నారు. వెంటనే మీరు మీ కాళ్లను చేతులను ఆయుధాలుగా మార్చాలని సూచించారు. ధైర్యం చేసి కాలితో ఎదుటి వారి రెండు కాళ్ల మధ్య తన్నాలని, గోళ్ళతో కండ్లలో పొడవాలని, దగ్గర ఏ ఆయుధం ఉన్న ఉపయోగించుకునే అవకాశాల్ని వెతుకొని ఎదుటివారిని ఎదుర్కోవాలని ఇదే సెల్ఫ్ డిఫెన్స్ కి ఉపయోగపడుతుందని అన్నారు. అలా కాకుండా భయపడినట్టు అయినా, పరుగెత్తే ప్రయత్నం చేసిన ఎదుటివారికి అవకాశాన్ని ఇచ్చిన వారవుతారని అన్నారు. ఇవన్నీ అధిగమించి తమ కాళ్లపై తాము నిలబడాలంటే కేవలం డాక్టర్లు ఇంజనీర్లు మాత్రమే కావాల్సిన అవసరం లేదని మీకు ఏది నచ్చితే అదే మీ భవిష్యత్ కి మంచి దారి చూపిస్తుందని అన్నారు. మంచి కళాకారులైన, చిత్రకారులైన, కవులు రచయితలు అయిన, ఆటల్లో రాణించిన మంచి భవిష్యత్తు ఉంటుందని తెలిపారు. ఎలాంటి పరిస్థితుల్లోనైనా మీకు అందుబాటులో ఉన్న చదువు, ఇష్టమైన చదువును చదివినప్పుడే తమ సాధికారతను తాము సాధించగలుగుతారని తెలిపారు. విజ్ఞాన దర్శిని అధ్యక్షులు టి.రమేష్ మాట్లాడుతూ నేటి చదువులు మూఢనమ్మకాల్లో నెట్టేస్తుందని అన్నారు. అమ్మాయి అయినా అబ్బాయి అయినా శాస్త్రీయ దృక్పథాన్ని అలవర్చుకున్నప్పుడు తమలో వస్తున్న శారీరక మానసిక మార్పులను గుర్తించగలుగుతారని తెలిపారు. అలా ఎవరిని వారు గుర్తించగలిగినప్పుడు ఏ రంగంలోనైనా రాణిస్తారని అన్నారు.ఈ కార్యక్రమము లో సైకియాట్రిస్టు శైలజ,సుజావతి, అంకమ్మ, సౌదామిని, వంగపల్లి పద్మ, రజిత, తెలంగాణ బాలస్వామి ప్రధాన కార్యదర్శి ఎన్ సోమయ్య, ఆఫీస్ కార్యదర్శి, పి.ఎన్.కె బ్రాహ్మణి, మహేష్ దుర్గే, సాజిదా ఫాతిమా, వివిధ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# భైరన్ పల్లి గ్రామాన్ని" వీర భైరన్ పల్లిగా " మార్చాలని సీఎం.రేవంత్ రెడ్డికి వినతి పత్రం

**- యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి**

**తెలంగాణ వీరుల పోరాట గడ్డ వీరభైరాన్ పల్లిలో.. రజాకార్ల ఊచ కోతకు బలైన 126 మందికి గుర్తుగా "భైరాన్ పల్లి గ్రామాన్ని" వీరభైరాని పల్లిగా మార్చాలని.. సీఎంకు వినతి అందజేసిన....యాదాద్రి భువనగిరి ఎంపీ చామల.**

యాదాద్రి భువనగిరి...( వాయిస్ టుడే ప్రతినిధి ):- సిద్దిపేట జిల్లాలోని దూల్మిట్ట మండలంలోని భైరన్ పల్లి గ్రామాన్ని వీర భైరన్ పల్లిగా మార్చాలని యాదాద్రి భువనగిరి జిల్లా పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి శనివారం సీఎం రేవంత్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ. ఇటీవల జరిగిన సెప్టెంబర్ 17వ తేదీన తెలంగాణ విమోచన దినోత్సవం సందర్భంగా భైరన్ పల్లి గ్రామంలోని రజాకార్ల దాడిలో వీరోచితంగా పోరాడి అమరులైన వారి కి నివాళులర్పించి రూ, 10 లక్షలు స్తూపం,బురుజు అభివృద్ధి కోసం నిధులు ఇవ్వగా.. గ్రామ ప్రజల కోరిక మేరకు భైరన్ పల్లి గ్రామాన్ని"' వీర భైరన్ పల్లి గ్రామంగా " పేరు మార్చాలని తమ దృష్టికి తీసుకురాగా.. ఈ విషయాన్ని సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి గ్రామ ప్రజల కోరిక నెరవేర్చే విధంగా కృషి చేస్తానని గ్రామ ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు ఎంపీ చామల పేర్కొన్నారు.ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డికి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డీ వివరిస్తూ..మనకు 1947 ఆగస్టు 27న సిద్ధిపేట జిల్లా, దూల్మిట్ట మండలం, భైరాన్‌పల్లి గ్రామంలో జరిగిన విషాదకరమైన..చారిత్రాత్మక



సంఘటనను సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లినట్టు పేర్కొన్నారు. ఇది తెలంగాణ చరిత్రలో చీకటి అధ్యాయాలలో ఒకటిగా మిగిలిపోయిందని తెలిపారు. నిజాం పాలనలో, రజాకార్లు దారుణాలకు పాల్పడ్డారని, డబ్బు వసూలు చేయడమే కాకుండా అమాయక గ్రామస్తులను వేధించారని గుర్తుచేశారు. ఈ దురాగతాలను ఎదిరించి తమ గ్రామాన్ని రక్షించుకోవడానికి భైరన్‌పల్లి ప్రజలు ఒక రక్షణ బృందాన్ని ఏర్పాటు చేసారని, ప్రతీకారంగా,రజాకార్లు గ్రామాన్ని ఐదుసార్లు చుట్టుముట్టి క్రూరమైన దాడులకు దిగారని చెప్పుకొచ్చారు. చివరి దాడిలో, దాదాపు 1,200 మంది రజాకార్లు గ్రామంపై దాడి చేసి,126 మంది అమాయక గ్రామస్తులను నిర్దాక్షిణ్యంగా ఊచకోత కోశారని తెలిపారు. ఈ దాడిలో మహిళలు కూడా తీవ్ర దారుణాలకు గురయ్యారన్నారు. ఈ ఊచకోతను ఆ సమయంలో జలియన్ వాలాబాగ్ విషాదం కంటే భయంకరమైనదిగా ఎంపీ చామల అభివర్ణించారు. భైరన్‌పల్లి గ్రామస్తుల ప్రతిఘటన, త్యాగం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా ధైర్యానికి చిహ్నంగా నిలుస్తాయన్నారు. గ్రామస్తుల అత్యున్నత త్యాగం,పరాక్రమానికి గుర్తింపుగా, అమరవీరుల వీరోచిత వారసత్వాన్ని రాబోయే తరాలకు గుర్తుంచుకునేలా గ్రామం పేరును అధికారికంగా "వీర భైరన్ పల్లి"గా మార్చాలని ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డీ ప్రభుత్వాన్ని,సీఎం రేవంత్ రెడ్డిని అభ్యర్థించగా.. ఈ విషయంపై సీఎం రేవంత్ రెడ్డీ సానుకూలంగా స్పందించినట్లు యాదాద్రి భువనగిరి జిల్లా ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ప్రజలకు తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్‌కు లేదు..

# బీఆర్ఎస్ కాలగర్భంలో కలిసిపోతున్న పార్టీ

**టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం**

కూకట్‌పల్లి, సెప్టెంబర్ 20(వాయిస్ టుడే): నగరంలోని గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన పత్రిక సమావేశంలో కేటీఆర్ చేసిన వ్యాఖ్యలపై మాట్లాడిన టీపీసీసీ అధికార ప్రతినిధి డా. సత్యం శ్రీరంగం ఖండించారు. ఈ సందర్భంగా సత్యం శ్రీరంగం మాట్లాడుతూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను ప్రజలెవరూ నమ్మే పరిస్థితిలో లేరని, ఫిరాయింపుల ఎమ్మెల్యేలు రాజీనామాలు చేయమని చెబుతున్నారని, మీ హయాంలో నీతులు ఎందుకు గుర్తుకు రాలేదని ప్రశ్నించారు. ప్రజలను రెచ్చగొట్టడమే కేటీఆర్ పనిగా పెట్టుకున్నారని, ఉద్యమం పేరుతో రెచ్చగొట్టి పబ్బం గడుపుతున్నారని అన్నారు. కాంగ్రెస్ పార్టీని ప్రశ్నించే నైతిక హక్కు కేటిఆర్‌కు ఉందా ? ప్రజాస్వామ్యం ఖూని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్ అని అన్నారు. రేవంత్ రెడ్డి ఎమ్మెల్యేలను చోరీ చేశారని కేటిఆర్ అంటుండు మేము కాంగ్రెస్ పార్టీలో చేరలేదని, బీఆర్ఎస్ లో ఉన్నామని ఎమ్మెల్యేలే చెప్తున్నారు, అలా అనడానికి కేటిఆర్ కు సిగ్గు ఉండాలి. కేటీఆర్.. మీ హయాంలో కోట్ల రూపాయలతో సంతలో పశువులగా 36మందిని మీరే కొన్నారు. అందుకే ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించారా? పార్టీ ఫిరాయింపులపైన ఆయన ఆమరణ నిరాహార దీక్ష చేసినా జనం కన్నెత్తి కూడా చూడరు అన్నారు. కేటీఆర్..ఆ రోజు మీరెందుకు ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించలేదు..?




ముగ్గురు ఎంపీలు, 16 మంది ఎమ్మెల్సీలను మీ పార్టీలో చేర్చుకున్నప్పుడు నీకు ఈ సంగతులు తెలియవా..? పదేళ్లలో బీఆర్ఎస్ పార్టీ 39 మంది ఎమ్మెల్యేలను బీఆర్ఎస్ లో చేర్చుకుంది. ప్రజాస్వామ్యం ఖుని చేసి భ్రష్టు పట్టించిన దుర్మార్గులు మీరు కేటిఆర్ మరీ కేసీఆర్ కొడుకు కూతురు ని డిబార్ చేసారని ప్రజలు అనుకుంటున్నారు. రాష్ట్ర పరువు తీసింది నీ చెల్లె, నీ చెల్లెని డిబార్ ఎందుకు చేసావో ప్రజలకు చెప్పు కేటిఆర్. గ్రూప్1 పోస్ట్ కు 3కోట్లు తీసుకున్నారని వాళ్ళ తల్లిదండ్రుల ఉసురు పోసుకుండు కేటిఆర్. యూరియా కోరత దేశ వ్యాప్తంగా ఉన్నదని తెలిసి కూడా బీజేపీ, బిఆర్ఎస్ ప్రభుత్వం పై అబద్ద ప్రచారం చేస్తున్నారు. జూబ్లీహిల్స్‌లో కాంగ్రెస్ పార్టీ అత్యధిక మెజారిటీ తో గెలుస్తుంది కేటిఆర్ గుర్తు పెట్టుకోవాలి. మొదటి ఐదు సంవత్సరాలు మీ హయాంలో మంత్రి వర్గంలో మహిళా మంత్రి లేదు అని, మీరు ఒక్క సంవత్సరంలోనే బాండ్ల రూపంలో 500 కోట్లు దోచుకున్నారు కేటిఆర్! తల, తోక లేకుండా కట్టిన ప్రాజెక్టు కాళేశ్వరం అని, ప్రాజెక్టు కమిషన్ల కోసమే కట్టారు. హరీష్ రావు కాళేశ్వరం పై విచారణ అపమని పిరికొడి లాగా కోర్టు చుట్టూ తిరుగుతుండు. బావ బామ్మర్ది హరీష్ రావు,కేటిఆర్ ల చిన్న మెదడు చితికిందని, తుమ్మిడీ హట్టి ప్రణాళిక మొదలవలేదు హరీష్ రావు అప్పుడే దోపిడీ అంటున్నారు. నీకు, నీ పార్టీకి ఇక బతుకు లేదు భవిష్యత్తు లేదు..మీ నాయ్న నువ్వు ఫెయిల్యూర్ మీ చెల్లె మాటలకు జవాబ్ చెప్పు. ఆడ పిల్ల మీద దాడి చేయకుండా ముందు మీ కుటుంబ పంచాయితీ ని పరిష్కరించుకో కేటిఆర్. అవినీతి చేసిన మిమ్ముల్ని ఫామ్ హౌస్ లో దాక్కున్నా, ఎలుక బొక్కలో దాక్కున్నా గుంజుకొచ్చి బొక్కల వేస్తాం అని సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు అన్నారు. కేటిఆర్ గారు ఇంకా పిచ్చిపిచ్చి మాటలు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో మేమే గెలుస్తాము అని, ఓట్ల చోరీ కన్నా ఎమ్మెల్యే చోరీ చాలా దుర్మార్గం చాలా దారుణం అని అంటున్నారు. బీజేపీ - ఎన్నికల సంఘం చేపడుతున్న ఓట్ చోరీ పై "ఓటర్ అధికార్ యాత్ర" తో క్షేత్రస్థాయి పోరాటానికి దిగారు. ఓట్ చోరీ జరిగిందని రాహుల్ గాంధీ యువతను మేల్కొలుపుతున్నాడు, ప్రజల్లో చైతన్యం తీసుకువస్తుందని, ఇటు ఎన్నికల కమిషన్, అటు బిజెపి చేస్తున్న మోసాలకు అడ్డుకట్ట పడేవరకు ఉద్యమం ఆగదు అని అన్నారు. మీరు రాష్ట్రాన్ని దోచుకుని, భ్రష్టు పట్టించినా సీఎం రేవంత్ రెడ్డి పాలనను గాడిలో నడిపిస్తుండని, 2047 వరకు తెలంగాణ రాష్టాన్ని అగ్రస్థానంలో నిలిపేందుకు సీఎం రేవంత్ రెడ్డి కృషి చేస్తుండు అన్నారు.

# రాజన్నను దర్శించుకున్న తెలంగాణ జైలు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్ (డి.జి.పి)



రాజన్న సిరిసిల్ల జిల్లా ( సెప్టెంబర్ 20 )వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ కేంద్రంలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానాన్ని తెలంగాణ జైలు మరియు దిద్దుబాటు సేవల డైరెక్టర్ జనరల్ (డి.జి.పి) డాక్టర్ సౌమ్య మిశ్రా ఐపీఎస్ దర్శించుకున్నారు.ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు.

ముందస్తుగా ఆలయానికి రాగానే అర్చకులు, వేదపండితులు స్వస్తితో స్వాగతం పలికారు. అనంతరం కళ్యాణ మండపంలో వేదపండితులు, అర్చకులు ఆశీర్వచనం అందజేశారు. ఆలయ స్వామివారి శేషవస్త్రం, అమ్మవారి వస్త్రం,లడ్డూ ప్రసాదాన్ని అందజేశారు.

వారి వెంట జైళ్ల శాఖ డిఐజి సంపత్ గారు,రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి. గీతే IPS, వేములవాడ అదనపు ఎస్పీ శేషాద్రిన్ రెడ్డిIPS, ఎస్.ఐ ఎల్లగౌడ్ ,ఆర్.ఎస్.ఐ రాజు,ఆలయ పర్యవేక్షకులు నూగురి నరేందర్, సీనియర్ అసిస్టెంట్ బొడుసు మహేష్,జూనియర్ అసిస్టెంట్ సింహాచారి, ఆలయ సిబ్బంది, పోలీసులు పాల్గొన్నారు.

## ఈ బావిలో స్నానం చేస్తే చర్మవ్యాధులు నయం




రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని చందుర్తి మండలం మల్యాల గ్రామంలో చుండెలుక బావి అతి పురాణమైనది. బావిలో నీరుతో స్నానం చేస్తే చర్మ వ్యాధులు నయమవుతాయని స్థానికులు శనివారం తెలిపారు. గ్రామస్తుడు మల్లయ్య మాట్లాడుతూ అనేక ఆసుపత్రులు తిరిగిన నయం కానీ మొండి చర్మవ్యాధులు తగ్గుతాయని తెలిపారు. ఇతర రాష్ట్రాల నుంచి కూడా బావి దగ్గరకు ఆదివారం వచ్చి స్నానం చేస్తారని తెలిపారు. ప్రభుత్వం తగిన సదుపాయాలు కల్పించి చుండెలుక బావిని అభివృద్ధి చేయాలని పలువురు స్థానికులు కోరుతున్నారు.



## కాంగ్రెస్ పార్టీ నాయకులపై చేసిన అనుచిత వ్యాఖ్యలకు క్షమాపణ చెప్పాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లాలోని కోనరావుపేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. వేములవాడ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ చెలిమెడ నరసింహారావు, మా నాయకులపై మాట్లాడిన తీరు, చేసిన అనుచిత వ్యాఖ్యలు, వెనక్కి తీసుకోవాలి. లేదా క్షమాపణ చెప్పాలి. వలస వచ్చింది మీరు ఒక్కసారి ఆలోచించుకోండి. మండలానికి మీ ప్రభుత్వం ఉన్న పది సంవత్సరాలు ఎలాంటి అభివృద్ధి చేయలేదు. మా నాయకుల గురించి తప్పుగా మాట్లాడితే ఊరుకునేది లేదు. ప్రతి గ్రామంలో రోడ్డు మురికి కాలువ అన్ని అభివృద్ధి పనులు చేస్తున్నాము. గతంలో మీ తండ్రిగారు కాంగ్రెస్ పార్టీ ఎంపి గా గెలిచి నాలుగు రూపాయలు సంపాదించి పెట్టాడు. బీసీ నాయకుడు ఎమ్మెల్యేగా, ప్రభుత్వ విప్ అయితే మీరు జీర్ణించుకోలేకపోతున్నారు. మా నాయకుడి మీద బురద చదివితే ఊరుకునేది లేదు. వచ్చే 20 సంవత్సరాలు మా ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను గెలిపించుకుంటాం. బి ఆర్ఎస్, బిజెపి రెండు ఒకటే. అని మాజీ ఎంపీటీసీ బండ నరసయ్య యాదవ్, గొట్టే రుక్మిణి, శంకర్ గౌడ్, నాలుక సత్యం, కాంగ్రెస్ కార్యకర్తలు అన్నారు.

## సాయి పబ్లిక్ స్కూల్లో ముందస్తు బతుకమ్మ వేడుకలు

నడిగూడెం ,సెప్టెంబర్ 20(వాయిస్ టుడే ప్రతినిధి. ) సూర్యాపేట జిల్లా ,నడిగూడెం మండల కేంద్రంలోని శ్రీ సాయి పబ్లిక్ స్కూల్ లో శుక్రవారం నిర్వహించిన ముందస్తు బతుకమ్మ వేడుకలు ఆకట్టుకున్నాయి. విద్యార్థులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలతో కోలాటాలతో ముందస్తు సందడి చేశారు. ఈ సందర్భంగా పాఠశాల



కరస్పాండెంట్ బుస్సా మహేష్, ప్రిన్సిపల్ బుస్సా సులోచన మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు బతుకమ్మలు చిహనమని పండగ ప్రాసెస్తాన్ని విద్యార్థులకు తెలియజేసేందుకు ముందస్తు వేడుకలను నిర్వహించినట్లు తెలిపారు. విద్యార్థులు పేర్చిన బతుకమ్మలను నడిగూడెం చౌదరి చెరువులో నిమజ్జనం చేశారు.

## ప్రభుత్వ పాఠశాలలో... ముందస్తు బతుకమ్మ సంబరాలు



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని 26 వార్డు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థిని, విద్యార్థులు ముందస్తు బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఉపాధ్యాయులు, పిల్లలకు బతుకమ్మ పండుగ తెలంగాణలోని అతిపెద్ద పండుగ. తెలంగాణకు సంబంధించిన సంస్కృతి, సంప్రదాయాల గురించి విద్యార్థులకు తెలియజేశారు. బతుకమ్మ ఆట, పాట లతో సంబరాలు జరుపుకున్నారు. విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు.



## ఎరువుల సెంటర్ ప్రారంభించిన అనంతరెడ్డి

ముదిగొండ మండలం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : ముదిగొండ మండలం ముదిగొండ సొసైటీ నుండి గంధసిరి రైతుల కొరకు ఎరువుల సెంటర్ శనివారం ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమాన్ని సొసైటీ డైరెక్టర్ దేవరపల్లి అనంత రెడ్డి రిబ్బన్ కట్ చేసి యూరియా ఎరువులను రైతులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు గ్రామ శాఖ అధ్యక్షులు మల్లెల రామారావు, దేవరపల్లి రాఘవ రెడ్డి, మాజీ వైస్ సర్పంచ్ రామాలయ చైర్మన్ వాచేపల్లి రవీందర్ రెడ్డి, ఎరువుల లైసెన్స్ హోల్డర్ మల్లెల వెంకటరావు, మట్ట సీతారామరెడ్డి, అగ్రికల్చర్ డిపార్ట్మెంట్ సొసైటీ సిబ్బంది పోలీస్ డిపార్ట్మెంట్, గ్రామ రైతులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో బీరువా వితరణ

ముదిగొండ మండలం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల న్యూ లక్ష్మీపురం కి వాసవి క్లబ్ ముదిగొండ వారి సహకారంతో స్థానిక వ్యాపారి ఓలేటి బాబురావు ఆధ్వర్యంలో పాఠశాలకు సుమారు రూ 7,500/- విలువగల బీరువా ను పాఠశాలకు అందజేయడమైనది అనంతరం బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో చిరుమర్రి కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు శైలేంద్ర,పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి కిషన్, ఏ ఏ పి సి శ్రీమతి మల్ల వెంకటలక్ష్మి, ఉపాధ్యాయులు సిహెచ్ శ్రీనివాసరావు,పి. కోటేశ్వర రావు, సి ఎస్ కే ముజాఫర్, డి రవికిరణ్,మరియు విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ప్రధాని మోడీ కానుకగా సైకిళ్ళ పంపిణీ కార్యక్రమం చేసిన బిజెపి నాయకులు



రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలంలోని కొత్తపల్లి , నాగంపేట ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు సైకిల్ పంపిణీ చేసిన భారతీయ జనతా పార్టీ రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వ స్కూళ్లలో చదువుకునే పిల్లలు పేద కుటుంబం నుండి వచ్చిన వాళ్లే ఉంటారనే విషయం తెలిసిందే. తమ ఇంటి నుండి స్కూల్ దాకా వెళ్లడానికి తగిన రవాణా సౌకర్యాల్లేక, ఆటోలు, బస్సులు వెళ్లే స్థోమత లేక ఇబ్బందులు పడుతున్నారు. ముఖ్యంగా టెన్త్ క్లాస్ విషయానికొచ్చే సరికి స్కూల్ వేళలు ముగిసిన తరువాత స్పెషల్ క్లాస్ లకు హాజరు కావాల్సి ఉంటుంది. దీనివల్ల పొద్దుపోయేదాకా స్కూల్లోనే ఉండాల్సి వస్తుంది. దీనిని దృష్టిలో ఉంచుకుని టెన్త్ బాలబాలికలకు రవాణా ఇబ్బంది ఉండకూడదనే సదుద్దేశంతో బండి సంజయ్ కుమార్ గారు ప్రధాని మోదీ కానుకగా సైకిళ్లను పంపిణీ చేయనుండటం విశేషం. అని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తపల్లి ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వెంకట్రావు, నాగంపేట ప్రభుత్వ పాఠశాల హెచ్ఎం వెంకట్రావు,మండల అధ్యక్షులు కోడె రమేష్, ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి దేవేందర్ యాదవ్,జిల్లా అధికార ప్రతినిధి దేవసాని కృష్ణ , ప్రసాద్ రెడ్డి మాజీ మండలాధ్యక్షులు గంట అశోక్ , విగ్నేష్ మరియు నాగంపేట బిజెపి నాయకులు ,ఉపాధ్యాయులు తల్లిదండ్రులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సిరిసిల్ల జిల్లాలో కారులో దారుణ హత్య

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వాయిస్ టుడే: రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం చీర్లవంచ (నందిని కమాన్ )వద్ద రియల్ ఎస్టేట్ వ్యాపారి, అంబేద్కర్ నగర్, సిరిసిల్ల మాజీ కౌన్సిలర్ సిరిగిరి రమేష్ (48) ను గుర్తు తెలియని వ్యక్తులు కారు లోనే గొంతు కోసి హత్య చేశారు. భూ వివాదాలే కారణమని అనుమానిస్తున్నారు. నిందితుల్లో ఒకరు (దేవరాజు) అదుపులోకి వచ్చినట్టు సమాచారం. కేసు నమోదు చేసిన పోలీసులు దర్యాప్తు వేగవంతం చేశారు. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.



## మార్కెట్‌కు అనుగుణంగా సూక్ష్మ అర్థశాస్త్రంలో మార్పులు: ప్రిన్సిపాల్

మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి సెప్టెంబర్ 20: మార్కెట్లో వస్తున్న మార్పులకు అనుగుణంగా సూక్ష్మ అర్థశాస్త్రంలో ప్రభుత్వం మార్పులను తీసుకువస్తుందని మెటుపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే వేంకయ్య అన్నారు. జగిత్యాల జిల్లా మెటుపల్లి పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఆవరణలో శనివారం రోజున పునరుద్ధరించబడిన సూక్ష్మ అర్థశాస్త్రం అనే తెలుగు మీడియం పుస్తకాన్ని కళాశాల సిబ్బంది ఆధ్వర్యంలో ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ............మార్కెట్లో కృత్రిమ మేధస్సు,డిజిటల్ మార్కెటింగ్ తదితర ఆధునిక మార్పులు వస్తున్న కారణంగా సూక్ష్మ అర్థశాస్త్రంలో కూడ వాటికి సంబంధించిన అంశాలను కొత్తగా ప్రవేశపెట్టడం జరిగిందని అన్నారు. నల్గొండ ఎకనామిక్స్ ఫోరం అధ్యక్షులు డాక్టర్ అక్కెనపల్లి మీనయ్య ఆధ్వర్యంలో ఈ పుస్తకాన్ని తీర్చి దిద్దారని గుర్తు చేస్తూ,తెలంగాణ ఉన్నత విద్యా మండలి మరియు ప్రభుత్వం సూచనల మేరకు ఈ మార్పులు చేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ కే.వేంకయ్య స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ తుంటి దేవన్న,కళాశాల అకాడమిక్ కోఆర్డినేటర్ బిల్ల రాజేందర్,కామర్స్ హెచ్ ఓ డి మనోజ్ కుమార్,ఉపన్యాసకులు శ్రీకాంత్,అంజయ్య,దశరథం,సత్యశోధన తదితరులు బోధనేతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..



## ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలి

రాజన్న సిరిసిల్ల జిల్లా ( సెప్టెంబర్ 20) వాయిస్ టుడే: చీర్లవంచ ఆర్ & ఆర్ కాలనీ జీ.పీ. ఆవరణలో స్వస్థ్ నారి, సాశక్త్ పరివార్ అభియాన్ కింద జిల్లాలోని ప్రతి మహిళకు వైద్య పరీక్షలు నిర్వహించాలి.కలెక్టర్ సందీప్ కుమార్ ఝా ఆదేశించారు. వేములవాడ పరిధిలోని చీర్లవంచ ఆర్ అండ్ ఆర్ కాలనీలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో శనివారం మహిళలకు వైద్య శిబిరం నిర్వహించరు. జిల్లాలోని అన్ని పీ హెచ్ సీలు, అర్బన్ హెల్త్ సెంటర్, ఏరియా హాస్పిటల్, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, బస్తీ దవఖానాల్లో కలిపి 82 ఆసుపత్రులలో వైద్య పరీక్షలు చేస్తారని,ప్రతి రోజూ 10 మంది ప్రత్యేక వైద్య నిపుణులతో ఆసుపత్రుల్లో అన్ని ఆరోగ్య పరీక్షలు చేస్తారని,మహిళల్లో ఎక్కువగా కనిపించే రక్తహీనత డయాబెటిస్, రక్తపోటు సమస్యలపై ప్రత్యేక పరీక్షలు సలహాలు అందించాలని జిల్లా కలెక్టర్ అన్నారు.

జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో “ఆరోగ్య మహిళా శక్తివంతమైన కుటుంబము”అనే కార్యక్రమం కింద ప్రత్యేక వైద్య నిపుణులచే కంటి పరీక్షలు, చెవి ముక్కు గొంతు, రక్తపోటు, డయాబెటిస్, దంత పరీక్షలు, నోటి క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్, గర్భాశయ ముఖ ద్వారా క్యాన్సర్ పరీక్షలు, గర్భిణీ స్త్రీలకు పరీక్షలు, టీబీ పరీక్ష, సికిల్ సెల్ ఎనీమియా, మాతా శిశు సంరక్షణ, ఆరోగ్యకరమైన జీవనశైలి కొరకు వంట నూనెలను తగ్గించడం ద్వారా ఊబకాయాన్ని తగ్గించడం, రుతుక్రమ పరిశుభ్రత, పోషకాహారం గురించి మహిళలకు అవగాహన కల్పిస్తారని వివరించారు. మహిళలు శిబిరాలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. ఈ పర్యటనలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. రజిత తదితరులు పాల్గొన్నారు.



## చిన్న వర్షానికి చెరువుల మారుతున్న ప్రభుత్వ పాఠశాల

రాజన్న సిరిసిల్ల జిల్లా (సెప్టెంబర్ 20) వాయిస్ టుడే : రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ని ప్రభుత్వ పాఠశాల చిన్న వర్షం పడితే చాలు, విద్యార్థులు పాఠశాల లోనికి వెళ్ళలేని పరిస్థితి. వర్షపు నీటి మీద ఇటుకలు వేసి పాఠశాలలోకి వెళ్ళవలసిన పరిస్థితి. వర్షం కురిస్తే చాలు చెరువులా మారుతుంది పాఠశాల. మూత్రశాలలు, మరుగుదొడ్ల విషయంలో శుభ్రత పరిశుభ్రత పాటించకపోవడంతో దోమలు,ఈగలు, ఇబ్బందికరంగా ఉంది. వర్షం నీరు నిలవడం వల్ల పాముల బెడద కూడా ఉంది. జిల్లా విద్యాశాఖ అధికారులు తక్షణ స్పందించి వర్షం నీరు నిలవకుండా, తగు చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

# రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సంఘ శతాబ్ది దసరా ఉత్సవం



మెటుపల్లి.వాయిస్ టుడే న్యూస్ ప్రతినిధి.సెప్టెంబర్ 20 : జగిత్యాల జిల్లా మెట్టుపల్లి పట్టణంలోని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ వివేకానంద బస్తి (కళానగర్, రాంనగర్,ఆదర్శనగర్) యొక్క దసరా ఉత్సవాన్ని మరియు ఆర్ఎస్ఎస్ 100 సంవత్సరాలు కార్యక్రమాన్ని స్థానిక శ్రీ సరస్వతి శిశు మందిర్ కళానగర్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్తి గణవేష్(ఆర్.ఎస్.ఎస్. డ్రెస్)తో 108 మంది స్వయం సేవకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రధాన వక్త ఆర్ఎస్ఎస్ ప్రాంత కార్యకారిని సభ్యులు బూర్ల దక్షిణామూర్తి మాట్లాడుతూ....... దేశ ఐక్యత కోసం,ఆర్ఎస్ఎస్ ను డాక్టర్ హెడ్గేవార్ 1925 సం.లో దసరా నాడు ఆర్ఎస్ఎస్ ప్రారంభించారని దేశంలో నిత్యశాఖ ద్వారా అనేకమంది స్వయం సేవకులను దేశభక్తులుగా యువకులను తయారు చేస్తూ జాతీయ వాద సిద్ధాంతం ద్వారా నిత్యం నిరంతరం దేశంలో ఈ ధర్మం కోసం కృషి చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ దేశంలో ఒక లక్ష 50 వేల బస్తీలలో అనేకమైనటువంటి సేవా కార్యక్రమాలను గత 100 సంవత్సరాలుగా చేస్తుందన్నారు. ఆర్ఎస్ఎస్ ఒక మత సంస్థ కాదని ఇది భారతదేశం యొక్క సాంస్కృతిక పునర్జీవం కోసం కృషి చేస్తున్న సంస్థని వారు చెప్పారు. ఆర్ఎస్ఎస్ క్రమశిక్షణ కలిగినటువంటి వ్యక్తులను నిత్యం శాఖ ద్వారా తయారు చేస్తుందన్నారు.

ఇలా తయారు కాబడిన స్వయం సేవకులు వివిధ రంగాల్లో ఈ దేశం కోసం కృషి చేస్తున్నారన్నారు. విద్యార్థుల కోసం ఏబీవీపీ రైతుల కోసం భారతీయ కిసాన్ సంఘ్ సరస్వతి శిశు మందిరాలు, విశ్వహిందూ పరిషత్ హిందూ వాహిని మొదలగు వివిధ క్షేత్రాలు నిత్యం దేశ అభ్యున్నతి కోసం కృషి చేస్తున్నాయన్నారు.

దేశంలో వరదలు భూకంపాలు వచ్చినప్పుడు స్వయం సేవకులు నిస్వార్థంగా అక్కడికి వెళ్లి అనేక సేవా కార్యక్రమాలను చేస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమానికి డా.వెంకటేశ్వర్లు,వివేకానంద బస్తీ ప్రముఖ్ పోతు లక్ష్మణ్,ప్రాంత సహ సద్భావన ప్రముఖ్ గోనె భూమయ్య, మెట్టుపల్లి నగర కార్యవాహ మామిడాల శివ కళ్యాణ్,జిల్లా వ్యవస్థ ప్రముఖ్ వీర్ల వెంకటేశ్వర్లు, పాలోజీ మహేష్ చారి,చిట్యాల శ్రవణ్ ఆర్య,మంగ అరుణ్, బెజ్జారపు మురళి,గుర్రాల ప్రేమ్ కుమార్,ఎనగందుల హనుమాన్లు, పొహరు తుకారం తదితర స్వయం సేవకులు పాల్గొన్నారు.




## కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో బతుకమ్మ సంబరాలు

ముదిగొండ మండలం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : ముదిగొండ మండల పరిధిలోని కమలాపురం సాయి మెరిట్ హై స్కూల్‌లో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. మెరిట్ విద్యాసంస్థల అధినేత కందుల శంకరయ్య బతుకమ్మ వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు బతుకమ్మ పండుగ విశిష్టత, దాని చరిత్ర గురించి వివరించారు. బతుకమ్మ పండుగ సాంప్రదాయకంగా స్త్రీ సృష్టికి, భూమి ఫలవంతమైన శక్తికి ప్రతీక. ఈ పండుగ ద్వారా యువతరం తమ సంస్కృతి మరియు సంప్రదాయాలను తెలుసుకునే అవకాశం లభిస్తుందని ఆయన పేర్కొన్నారు.పాఠశాల ప్రధానోపాధ్యాయులు సూరంపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ




సాయి మెరిట్ విద్యార్థులు చదువుతో పాటు క్రమశిక్షణ, సాంస్కృతిక కార్యక్రమాలలోనూ చురుగ్గా పాల్గొంటారని తెలిపారు. పాఠశాలలో విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధి కోసం ఇటువంటి సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తామని, ఇవి విద్యార్థులలో సామూహిక ఐక్యత, సహకార భావాన్ని పెంపొందిస్తాయని వారు వివరించారు.విద్యార్థులు రంగురంగుల పూలతో అద్భుతంగా తయారు చేసిన బతుకమ్మలు అందరినీ ఆకట్టుకున్నాయి. వివిధ రకాల పూలు, విత్తనాలు, గింజలు ఉపయోగించి తయారు చేసిన ఈ బతుకమ్మలు, విద్యార్థుల సృజనాత్మకతకు నిదర్శనంగా నిలిచాయి. అలాగే, విద్యార్థులు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు అందరినీ అలరించాయి. పూలతో అల్లిన బతుకమ్మల చుట్టూ విద్యార్థులు ఆడిన బతుకమ్మ పాటలు, ఆటలు వేడుకలకు మరింత ఉత్సాహాన్ని తీసుకొచ్చాయి. సంప్రదాయ బతుకమ్మ పాటలతో పాటు, పర్యావరణ పరిరక్షణ వంటి ఆధునిక అంశాలను ఎత్తి చూపే ప్రదర్శనలు కూడా విద్యార్థులు అందించారు.ఈ సంబరాలతో పాఠశాల ప్రాంగణం పండుగ శోభను సంతరించుకొని ఆహ్లాదకరంగా మారింది. వేడుకలు విజయవంతం కావడంతో ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. తమ పిల్లలు పాఠశాలలో సంస్కృతి మరియు ఆధునిక విద్య రెండింటినీ సమన్వయంగా నేర్చుకుంటున్నారని తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేసారు. పాఠశాల వారు ఇలా సంస్కృతికి ముఖ్యమైన ఈ పండుగను నిలబెట్టడానికి చేస్తున్న ప్రయత్నాన్ని విద్యార్థుల తల్లి తండ్రులు అభినందించారు.



## విద్యుత్ సమస్య లైన్ క్లియర్ అధికారులను సన్మానించిన గ్రామస్తులు

ముదిగొండ మండలం సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : మధిర నియోజక వర్గం పరిధిలోని వివిధ గ్రామాల్లోని కాలనీల మీద /స్కూల్స్ మీద/ ఇళ్ళ మీదుగా వెళు తున్నటువంటి విద్యుత్ లైన్స్ మార్పించడం మరియు నూతన గృహాలు నిర్మించుకున్న చోట కొత్తగా లైన్లు వేయటం కోసం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మరియు విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆదేశాల ప్రకారం విద్యుత్ శాఖ ద్వారా వివిధ మండలాల్లోని గ్రామాలలో పనులు చేపట్టడం జరిగింది. అందులో భాగంగా ముదిగొండ లోని వెంకటాపురం గ్రామంలోని ఎస్సీ మరియు బీసీ కాలనీ మీదగా వెళు తున్నటువంటి 11 కెవి విద్యుత్ లైన్ ను మార్చి ముదిగొండ నుంచి గోకినేపల్లి వెళ్లే రహదారి వెంట కొత్త గా వేయడం జరిగింది. ఈ యొక్క లైన్ శనివారం విద్యుత్ శాఖ కు సంబంధించిన జిల్లా సూపరింటెండిగ్ ఇంజనీర్ ఇనుగుర్తి శ్రీనివాసాచారి మరియు డివిజనల్ ఇంజనీర్ సిహెచ్ నాగేశ్వరావు అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ బి.రామకృష్ణా రావు, ఏఈ శ్రీనివాసరావు పరిశీలించడం జరిగింది.ఈ సందర్భంగా స్థానికుల తో విద్యుత్ అధికారులు మాట్లాడటం జరిగింది, గత 20 సంవత్సరాలు గా ఇండ్ల పైన వున్న విద్యుత్ తీగల వలన విద్యుత్ షాక్ తగలడం మరియు ప్రాణాలు కోల్పోవడం జరిగాయి.శనివారం విద్యుత్ లైన్ల మార్చడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకి మరియు విద్యుత్ శాఖ వారికి ధన్యవాదాలు తెలియజేసి విద్యుత్ అధికారులకి సన్మానం చేశారు.

## రజకులపై దాడి చేసిన వారిని కటినంగా శిక్షించాలి

**ఆంధ్రప్రదేశ్ రజక వృత్తుదారుల సంఘం కార్యదర్శి చిక్క వరకు వెంకటరెడ్డియ్య**



గన్నవరం : ఈనెల 13వ తారీఖున గన్నవరం మండల లో గొల్లపల్లి హై స్కూల్ హాస్టల్ లో డాబా పై మందు తాగుతున విద్యార్థును మందలించిందని వంట మహిళపై దాడి చేసిన వ్యక్తులను వెంటనే అరెస్టు చేయాలి రాష్ట్ర రజక వృత్తుదారుల సంఘం కార్యదర్శి చిక్క వరకు వెంకటరెడ్డియ్య డిమాండ్ చేశారు. శనివారం సిపిఎం పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ హై స్కూల్ హాస్టల్ లో పనిచేస్తున్న కంచర్ల కాశమ్మ పై దాడి చేసిన వారిని కఠినంగా శిక్షించి కాశముకు న్యాయం చేయాలని వార్డెన్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే రాష్ట్రంలో రజకులపై దాడి చేసిన వారిపై అధికారులు చర్యలు తీసుకోవాలని జిల్లాలో పెనమలూరు నియోజకవర్గం చోడవరంలో లింగాల శ్రీనివాసరావు పై దాడి నాగాయలంకలో రజకులపై దాడి శ్రీకాకుళం జిల్లాలో కొత్తవలస గ్రామంలో అరసవల్లిలో అరసవల్లి ఆర్షమ్మ పై దాడి చేసిన వారిని అధికారులు కఠినమైన చర్యలు తీసుకుని రజకులకు రక్షణ చట్టం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## పాఠశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా సెప్టెంబర్ 20 : జడ్చర్ల ప్రభుత్వం పాఠశాలలో బతుకమ్మ పండుగను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ వస్త్రధారణలో పూలతో బతుకమ్మలను పేర్చివేసి, సాంస్కృతిక కార్యక్రమాలతో వేడుకలను ఉత్సాహంగా జరిపారు. ప్రధానోపాధ్యాయులుఉపాధ్యాయులు, మరియు విద్యార్థులు అందరూ పాల్గొని తెలంగాణ కళా వారసత్వాన్ని, మహిళల గొప్పదనాన్ని బతుకమ్మ వేడుక ద్వారా ప్రదర్శించారు.ఈ సందర్భంగా పాఠశాలలో ప్రత్యేకంగా బతుకమ్మ పాటలు, నృత్యాలు, ఆటలు నిర్వహించబడ్డాయి. విద్యార్థులు బతుకమ్మలతో చల్లగా ఆటపాటలు ఆడారు. తెలంగాణలోని సంస్కారాన్ని, ఆడబిడ్డ సంప్రదాయాన్ని పిల్లలకు పరిచయం చేయాలనే ఉద్దేశ్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులు పూలతో బతుకమ్మలను తయారు చేసి, అందరితో కలిసి ఆనందంగా బతుకమ్మ ఆడారు. అనంతరం, విజయవంతంగా జరిగిన వేడుకలకు సహకరించిన ప్రతి ఒక్కరికి పాఠశాల యాజమాన్యం కృతజ్ఞతలు తెలిపింది.ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు .




## పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో బతుకమ్మ సంబరాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) హుజూర్ నగర్ పట్టణంలోని పెరల్ ఇన్ఫినిటీ ఇంటర్నేషనల్ పాఠశాలలో ముందస్తు బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి. ప్రకాష్ మాట్లాడుతూ చెడుపై మంచి గెలిచిన రోజు విజయదశమిని జరుపుకుంటారని విద్యార్థులకు వివరించారు. అనంతరం ప్రిన్సిపల్ ఎండి .మురుగన్ పిలై మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను విద్యార్థులు చిన్నతనం నుండే అలవర్చుకోవాలని అన్నారు. అనంతరం విద్యార్థులు రావణాసురనీ వధించే దృశ్యాలను కళ్లకు కట్టినట్లుగా తెలిపే విధంగా నృత్యాలు చేస్తూ 9 అవతారాల అమ్మవారి వేషధారణలో విద్యార్థులు అలరించారు. అనంతరం బతుకమ్మ పాటలకు నృత్యాలు చేశారు .ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు ,తల్లిదండ్రులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు .



## రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండి కొండ హరీష్ గౌడ్

హుజూర్ నగర్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి): భారతీయ జనతా పార్టీ హుజూర్ నగర్ పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ ఆధ్వర్యంలో శనివారం ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ 75వ జన్మదినోత్సవంను పురస్కరించుకొని హుజూర్ నగర్ ఏరియా హాస్పిటల్ లో రక్తదాన శిబిరం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఏరియా హాస్పటల్ సూపరిండెంట్ డాక్టర్ ప్రవీణ్ కుమార్ డాక్టర్ రవి ఆర్ఎస్ఎస్ జిల్లా సంఘచాలక్ అంకతి అప్పయ్య , బిజెపి రాష్ట్ర నాయకులు బొలిశెట్టి కృష్ణయ్య ఉమామహేశ్వరరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి పట్టణ అధ్యక్షులు కొండ హరీష్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచంలోనే గొప్ప నేత, ప్రపంచానికి ఆదర్శమైన వ్యక్తి, భారతదేశాన్ని విశ్వ గురువుగా చేయడమే లక్ష్యంగా పనిచేస్తున్న శ్రీ నరేంద్ర మోడీ మనదేశంలో జన్మించడం మనకు చాలా గర్వకారణం అని వారి జన్మదిన ఉత్సవాలలో భాగంగా ఈరోజు పట్టణంలో రక్తదాన శిబిరం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అదే విధంగా ఈరోజు దేశంలో చాలామంది సరైన సమయానికి రక్తము అందక తమ ప్రాణాలను కోల్పోతున్నారని మనమిచ్చే రక్తమే ఎంతోమంది ప్రాణాలను నిలబెడుతుందని తెలుపుతూ అన్ని దానాలలో గొప్పది రక్తదానం అని రక్తదానం చేయండి ప్రాణదాతలు అవ్వండిఅని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రక్తదానం చేసినటువంటి రక్త దాతలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు జనిగల శ్రీనివాస్, దుండిగల ఎల్లయ్య, మైలారిశెట్టి నాగేశ్వరరావు, వంగవీటి శ్రీనివాస్, జల్లా జనార్ధన్, చిలుకూరి శ్రీనివాస్, కుక్కడపు వెంకటేశ్వర్లు, తుమ్మ శ్రీనివాస్, కల్లూరి నితిన్ మరియు హాస్పిటల్ సిబ్బంది, పట్టణానికి చెందిన రిటైర్డ్ ఉద్యోగస్తులు వీరితోపాటు రక్తదాతలు పాల్గొన్నారు.



## పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

సుల్తానాబాద్ పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్–20 వాయిస్ టుడే: పాడి రైతుల అభివృద్ధికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ మినుపాల ప్రకాష్ రావు అన్నారు. శనివారం వ్యవసాయ మార్కెట్ కమిటీ, సుల్తానాబాద్ ఆధ్వర్యంలో మండలంలోని కదంబాపూర్ గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత పశు వైద్య శిబిరాన్ని ప్రకాష్ రావు ప్రారంభించారు. గ్రామంలోని రైతులకు చెందిన వివిధ పశువులను పరీక్షించిన పశు వైద్యాధికారి రఘుపతి రెడ్డి అవసరమైన టీకాలు వేసి మందులను రైతులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు అప్పాల తిరుమల, ప్రత్యేక శ్రేణి కార్యదర్శి యన్. మనోహర్, సూపర్ వైజర్ ప్రేమ్ కుమార్, జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ సాధిక్, గోపాల మిత్ర సూపర్ వైజర్ జానీ, మల్లెత్తుల తిరుపతి, ఫక్రుద్దీన్, కాంగ్రెస్ నాయకులు ముద్దసాని సురేష్ రెడ్డి, బండి రాజకుమార్, కోడం రవి, గోస్కుల కొమురయ్య, ఉప్పల మల్లయ్య, గోస్కుల లక్ష్మయ్య, గోస్కుల ఐలయ్య, రాజయ్య రైతులు పాల్గొన్నారు.

# దసరా సందర్భంగా విద్యార్థుల తల్లిదండ్రులు జాగ్రత్త పాటించాలి

## జిల్లా ఎస్పీ డి. జానకి

వాయిస్ టుడే మహబూబ్నగర్ జిల్లా : పాలమూరు: దసరా పండుగ సమయానికి విద్యార్థులకు సెలవులు రావడంతో జిల్లా ప్రజలు గ్రామాలకు, ఇతర ప్రాంతాలకు ప్రయాణాలు చేస్తారు. ఇలాంటి వేళల్లో చోరీలు, దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తప్పనిసరి అని జిల్లా ఎస్పీ డి. జానకి, ప్రకటనలో తెలిపారు. జిల్లా ప్రజల భద్రత కొరకు పోలీసులు అదనపు గస్తీ ఏర్పాటు చేసి, క్రైమ్ విభాగం ద్వారా నిరంతర నిఘా కొనసాగిస్తున్నామని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలని, చెరువులు, బావులు దగ్గర చిన్నారులు ఆడకుండా జాగ్రత్త వహించాలని సూచించారు.

**ఊళ్ళకు వెళ్ళే వారికి పోలీసుల సూచనలు:**

1)ఇళ్ల పరిసరాలు, కాలనీలు, షాపింగ్ మాళ్లలో తప్పనిసరిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలి.

2) ఊరికి వెళ్లే వారు తమ పొరుగు వారికి మరియు




స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలి.

3) ఇళ్ళు లాక్ వేసేటప్పుడు బీరువా తాళాలు ఇంట్లో వదిలి పెట్టరాదు.

4)తాళం కనబడకుండా డోర్ కర్టెన్ వేయాలి.

5)ఇంట్లో ఒక గదిలో లైటు వేసి ఉంచితే ఇల్లు ఖాళీగా లేదని భావిస్తారు.

6) ఎక్కువ రోజులు విహారయాత్రలో ఉండే వారు పేపర్, పాల డెలివరీ ఆపనివ్వాలి.

7)వాహనాలకు హాండిల్ లాక్‌తో పాటు వీల్ లాక్ వేయాలి.

8) వీధి లేదా బాహ్య ప్రాంగణంలో కాకుండా ఇంటి పరధిలోనే వాహనాలు నిలిపివేయాలి.

9) విలువైన బంగారాన్ని, నగదును బ్యాంకు లాకర్లలో భద్రపరచాలి. లేకపోతే వెంట తీసుకెళ్ళడం మంచిది.

10)ప్రయాణంలో బ్యాగులు ఎప్పుడూ దగ్గరలోనే ఉంచుకోవాలిబీ బస్సుల్లో పెట్టి నిర్లక్ష్యం చేయరాదు.

11) అనుమానాస్పద వ్యక్తుల కదలికలు గమనించిన వెంటనే 100 లేదా మహబూబ్‌నగర్ పోలీస్ కంట్రోల్ రూం నంబర్ 8712659360 కు సమాచారం ఇవ్వాలి.

**సమాజ హితానికి కమిటీలు**

దొంగతనాల నివారణకు కాలనీలు, గ్రామాల్లో స్వచ్ఛంద కమిటీలు ఏర్పాటు చేసుకుని ఎప్పటికప్పుడు పోలీసులకు సహకారం అందించాలి. ప్రజల అప్రమత్తతతోనే సమాజంలో సుఖశాంతులు, భద్రతలు కొనసాగుతాయని ఎస్పీ తెలిపారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణంకు ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి శంకుస్థాపన

### గ్రామంలో విద్యుత్ సమస్య దశాబ్దాల కల నెరవేర్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వందే

నాగార్జున సాగర్ సెప్టెంబర్ 20 వాయిస్ టుడే ప్రతినిధి : తిరుమలగిరి సాగర్ మండలంలోని నాయకుని తండాలో రెండు కోట్ల ఎనభై లక్షల వ్యయంతో నూతన సబ్ విద్యుత్ స్టేషన్ నిర్మాణ పనులకు నాగార్జునసాగర్ శాసన సభ్యులు కుందూరు జయవీర్ రెడ్డి శనివారం భూమి పూజ చేసి,నిర్మాణాలకు శంకుస్థాపన చేశారు,అనంతరం గ్రామంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఎమ్మెల్యే జయవీర్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం బిఆర్ ఎస్ పార్టీ సబ్ స్టేషన్ పనులు చేయకుండా జాప్యం చేసి కాలయాపన తోకాలం వెళ్లదీసుకున్నారని గుర్తు చేశారు.విద్యుత్ సమస్య తో ఇబ్బంది పడుతున్న నాయకుని తండా గ్రామస్తులకు

,నేడు గిరిజనుల దశాబ్దాల కల సాకారం చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వం దే అని అన్నారు,గిరిజనులకు భూసమస్యలపై పైలేట్ ప్రాజెక్ట్ లో భాగంగా అతి త్వరలో బహిరంగ సభ ఏర్పాటు చేసి సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదగా నూతన పట్టా పాసుపుస్తకాలు అందజేయబో తున్నామని అన్నారు. అదేవిధంగా ఎస్ సి,ఎస్టి.సబ్ ప్లాన్ నిధులు ద్వారా నాయకుని తండా నుండి సపావత్ తండా,జమ్మన కోట నుండి పైలాన్, గోడుమడక నుండి తునికి నూతల, రంగుండ్ల నుండి లక్ష్మి పురం లింక్ రోడ్లు



మంజూరు చేస్తామని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ శేఖర్ రెడ్డి,వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,కాంగ్రెస్ జిల్లా సహాయ కార్యదర్శి గడ్డం సాగర్ రెడ్డి,మాజీ ఎంపీపీ భగవాన్ నాయక్,నియోజక వర్గ యువజన నాయకులు మేరావత్ మునినాయక్, మండల అధ్యక్షులు కృష్ణ నాయక్, ఉపాధ్యక్షులు లాలు నాయక్, నాయకులు బిచ్యాలు,నాగేందర్,కొండలు,వెంపటి శ్రీను, బిక్కు,శౌరి, కొండ,సర్మన్ జబ్బార్,శ్రీను, భీలు, తారాసింగ్, శ్రీరాములు, రమేష్, మోతి, పాండు, రంగసాయి, రాజు, నర్సింహా, విద్యుత్ అధికారులు డిఈ శ్రీనివాస్ చారి, ఎడి దీప్తి,తిరుపతయ్య,నాగేశ్వర్ రావు,ఏ ఈ వెంకట్ రెడ్డి, బిక్షం,ఆర్ ఐ లక్ష్మి నర్సింహా,లైన్ మేన్స్,గ్రామస్తులు, తదితరులు,ఉన్నారు.

## అట్రాసిటీ కేసుల్లో బాధితులకు త్వరితగతిన న్యాయం చెయ్యాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.



భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 20: ఎస్సీ, ఎస్టి అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ స్పష్టం చేశారు. శనివారం కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్టతో కలిసి జిల్లా స్థాయి విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల నమోదు, దర్యాప్తు పురోగతి, బాధితులకు చెల్లించాల్సిన పరిహారం తదితర అంశాలను సమీక్షించారు. ఆయన, అట్రాసిటీ కేసుల్లో బాధితులకు వీలైనంత త్వరగా న్యాయం అందించడం ప్రభుత్వం ప్రాధాన్యత అని స్పష్టం చేశారు.కమిటీ సభ్యులు ప్రతి కేసును పారదర్శకంగా, వేగవంతంగా పరిష్కరించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వైద్య శాఖ అధికారి జయలక్ష్మి,ఎస్సీ సంక్షేమ శాఖ కార్యాలయ సూపరింటెంట్ హనుమంతరావు, కార్యాలయ సిబ్బంది, కమిటీ సభ్యులు సామ్యా నాయక్, లక్ష్మీ బాయి, చాట్ల రవికుమార్, లకావత్ వెంకటేశ్వర్లు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డు అందుకున్న నాగా సీతా రాములు

భద్రాద్రి కొత్తగూడెం వాయిస్ టుడే సెప్టెంబర్ 20: భద్రాద్రి జిల్లాకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు కు ప్రతిష్టాత్మక గ్రేటర్ ఎక్సలెన్సీ అవార్డు–2025 వరించింది. 3తరాల నుండి కాంగ్రెస్ పార్టీ నేపథ్యమున్న కుటుంబంలో జన్మించిన నాగా సీతారాములు 1989లోనే ఎన్.ఎస్.యు.ఐ ఖమ్మం జిల్లా జనరల్ సెక్రటరీగా తన రాజకీయ ప్రస్థానం ప్రారంభించిన నాగా సీతారాములు యువజన కాంగ్రెస్ వైస్ ప్రెసిడెంట్, ఓబీసీ జిల్లా కన్వీనర్, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్, టీపీసీసీ సభ్యులు, వంటి పదవులు నిర్వర్తించి నేడు టీపీసీసీ జనరల్ సెక్రటరీగా, యాదవ విద్యావంతుల ఐక్యవేదిక తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు, శ్రీ గోకుల కృష్ణ ట్రస్ట్ చైర్మన్, బీసీ సంఘం రాష్ట్ర జనరల్ సెక్రటరీ గా సేవలందిస్తున్నారు. కోవిడ్ 19 సమయంలో లో తమ ఎన్ఎస్సార్ ట్రస్ట్ ద్వారా భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా ఏన్నో సేవలను అందించి, పార్టీలకు అతీతంగా ప్రజల మన్ననలు పొందారు. కాంగ్రెస్ పార్టీ సభ్యత్వ నమోదుతో పాటు, పార్టీ పిలుపు మేరకు రచ్చబండ, గడప గడప ప్రోగ్రామ్స్ ద్వారా పార్టీ అధికారంలోకి తీసుకువచ్చేందుకు కృషి చేశారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్, బీజేపీ పాలనలో పార్టీ పిలుపు మేరకు పెట్రోల్, డిజిల్, నిత్యవసరాల వస్తువు ధరల పెరుగుదలపై ఎన్నో ధర్నాలు, నిరసనల చేసిన నాగా సీతారాములు రాహుల్ గాంధీతో పాటుగా భారత్ జోడో యాత్రలో భాగంగా మక్తల్ నుండి మహారాష్ట్ర శివాజీ టెంపుల్ వరకు 13 రోజులు 385 కిమీ, రెవంత్ రెడ్డి పాదయాత్ర, మల్లు భట్టి పాదయాత్రలో, సైకిల్ యాత్ర , ప్రజాస్వామ్య పరిరక్షణ యాత్రల్లో పాల్గొన్నారు. తన సామాజిక సేవల ద్వారా అందరివాడుగా ఉమ్మడి జిల్లా వాసులకు సుపరిచితుడిగా పేరు తెచ్చుకున్నారు. మరోవైపు కాంగ్రెస్ నాయకుడిగా ప్రజాసేవ చేస్తున్నాడు. ఎల్లలు దాటిన ఆయన సేవలను గుర్తించిన ఫిల్మ్ అండ్ టెలివిజన్ ప్రమోషన్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా (ఎఫ్‌టీపీసీ ఇండియా) సంస్థ నాగా సీతారాములు ను గ్రేటర్ ఎక్స్ లెన్సీ అవార్డుకు చైర్మన్ చైతన్య జంగా ఎంపిక చేశారు. శుక్రవారం హైదరాబాద్లోని కంట్రీ క్లబ్ లో జరిగిన కార్యక్రమంలో ఎఫ్‌టీపీసీ ఇండియా సంస్థ చైర్మన్ చైతన్య జంగా తోపాటు సెక్రెటరీ వీఎస్ వర్మ, మీడియా చైర్మన్ కిరణ్ బేజాడీ, డైరెక్టర్ చంద్రశేఖర్, కంట్రీ క్లబ్ అధినేత రాజివ్ రెడ్డి, అనుప్రసాద్ ల చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు.




## విజ్డం హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు

రాయికల్: సెప్టెంబర్ 20:( వాయిస్ టుడే) మండలంలోని విజ్డం హై స్కూల్ లో ముందస్తు దసరా, బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు అందరూ రంగు రంగుల పూలతో అందంగా బతుకమ్మలను పేర్చి,కోలాటం,ఆటపాటలతో పట్టణంలో ఊరేగింపు నిర్వహించి ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఎద్దండి ముత్యంపు రాజు రెడ్డి మాట్లాడుతూ పండుగ అంటే దేవుళ్లను పూలతో పూజిస్తారు కానీ పూలనే పూజించే పండుగ మన బతుకమ్మ పండుగ అని,బతుకమ్మ” అంటే “జీవితాన్ని ఆహ్వానించు” అని అర్థం అన్నారు. ఇది తెలంగాణకు ప్రత్యేకమైన పండుగ, ముఖ్యంగా స్త్రీలచే జరుపుకోబడుతుందని ఈ పండుగలో పార్వతి దేవి (గౌరీదేవి)ని పూజిస్తారు, ప్రకృతిని గౌరవిస్తారు మరియు భూమి, నీటితో మానవులకున్న సంబంధాన్ని జరుపుకుంటారన్నారు.బతుకమ్మ తెలంగాణ ప్రజల సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమం లో పాఠశాల డైరెక్టర్ నివేదిత రెడ్డి, ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.




## ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ (ఉమెన్స్ సిటి లిగ్) పోటీలలో కివి పబ్లిక్ హైస్కూల్

### – విద్యార్థినిలకు బంగారు మరియు వెండి పతకాలు

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20: హన్మకొండ కిక్ బాక్సింగ్ అసోషియేషన్ ఆద్వర్యంలో ఖేలో ఇండియా కిక్ బాక్సింగ్ (ఉమెన్స్ సిటి లిగ్) చాంపియన్ షిప్ 2025 పోటీలను వరంగల్ జి డబ్బ్యూ యం సి స్టేడియం నిర్వహించడం జరిగింది.

ఈ పోటీలకు గాను 18 జిల్లాల నుండి 370 విద్యారినీ లు హజరు కావడం జరిగింది.

ఈ పోటీలలో వరంగల్ జిల్లా కరిమాబాద్ లోని కివి పబ్లిక్ స్కూల్, విద్యార్థినీ లు పాయింట్ ఫైట్ విభాగంలో, లైయిట్ కాంటాక్ట్ ఫైట్ విభాగంలో,మ్యూసికల్ కటాస్ విభాగంలో బంగారు & వెండి & కాంస్య పథకాలు సాదించడం జరిగినది.

పథకాలు సాధించిన వారిలో ఈ.ఆశ్రిత, యం నిత్య, యం.డి. సోనమ్, యండి. సనమ్ ఇ. హిమ తెజశ్రీ లు వెండి పథకాలు, అలాగే జి. మైతిలి, .టి. భవ్య, .టి. మాలవిక . ఏ.చందన . ఆర్. దిక్షిత కాంస్య పథకాల ను సాధించడం జరిగింది. పథకాలు సాధించిన విద్యార్థి నీ లను కివి పబ్లిక్ స్కూల్, ప్రిన్సిపల్ దాసి సతిష్ మూర్తి, వైస్ ప్రిన్సిపల్ అన్నదేవర ప్రవీణ్ కుమార్, లు కిక్ బాక్సింగ్ కోచ్ లు బండారి సంతోష్, యూ. రణదీప్, జి.వైష్ణవి పి. దేవాదాసులు అబినందిచారు.

## అరవింద పబ్లిక్ స్కూల్‌లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20 : నగరంలోని 42వ డివిజన్ రంగశాయిపేటలోని అరవింద పబ్లిక్ స్కూల్ లో ప్రిన్సిపాల్ పంచకం రమాదేవి ఆధ్వర్యంలో శనివారం ముందస్తు బతుకమ్మ సంబరాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి పాఠశాల కరస్పాండెంట్ పంచకం నర్సయ్య ముఖ్యఅతిథిగా హాజరై వేడుకలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ నర్సయ్య మాట్లాడుతూ ప్రపంచంలోనే మరెక్కడా లేని విధంగా ప్రకృతిలో దొరికే పువ్వులను పూజించే పండుగ ఒక్క తెలంగాణలో మాత్రమే జరుపుకుంటామని అన్నారు. తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక ఈ బతుకమ్మ పండుగ. ప్రకృతిలో దొరికే తీరొక్క పూలతో బతుకమ్మలను పేర్చి ఇంటిల్లిపాది సంబరంగా జరుపుకునే ప్రకృతి పండుగ. ఇది ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి మొదలు తొమ్మిది రోజుల పాటు ముస్తాబయ్యే బతుకమ్మ సాక్షాత్తు అమ్మవారి స్వరూపమేనని భావిస్తారు. మహిళలు రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి అందులో గౌరీదేవిని అలంకరించి పాటలు పాడుతూ నృత్యం చేస్తూ తొమ్మిదో రోజున బతుకమ్మలను చెరువులలో నిమజ్జనం చేస్తారు. ఈ పండుగ ముఖ్య ఉద్దేశం పార్వతి దేవిని ఆశీర్వాదం కోరడం ప్రకృతికి కృతజ్ఞతలు తెలియజేయడమని అయన తెలిపారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులతో బతుకమ్మలను పేర్చుకొని వచ్చి ఒకచోట పెట్టి వాటి చుట్టూ చప్పట్లు కోలలతో పాటలు పాడుతూ నృత్యాలు చేస్తూ బతుకమ్మ వేడుకలను అలరింపజేశారు.



## క్రీడల అభివృద్ధికి కృషి చేస్తున్న సీఎం రేవంత్ రెడ్డి

### ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు

సుల్తానాబాద్ పెద్దపెల్లి జిల్లా సెప్టెంబర్–20 వాయిస్ టుడే: క్రీడల అభివృద్ధికి, క్రీడాకారుల సంక్షేమానికి గతంలో ఎప్పుడు లేని విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని పెద్దపెల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు.శనివారం సుల్తానాబాద్ ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో పెద్దపల్లి జిల్లా స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ టోర్నమెంట్స్ ముగింపు సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు, ఈ సందర్భంగా మాట్లాడుతూ సుల్తానాబాద్ క్రీడలకు పుట్టినిల్లుని, క్రీడాకారుల సంక్షేమానికి తన వంతు కృషి ఎప్పుడు ఉంటుందన్నారు.ఈ జిల్లా స్థాయి క్రీడా పోటీలు రెండు రోజులపాటు నిర్వహించి దాదాపు ఏడు వందల మంది క్రీడాకారులకు భోజనాలు ఏర్పాటు చేయడంతో పాటు ఇతర సౌకర్యాలు కల్పించిన సుల్తానాబాద్ స్పోర్ట్స్ క్లబ్ అధ్యక్షులు ముస్త్యాల రవీందర్ అందించిన సేవలు అభినందనీయమని,రవీందర్ కు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి మాధవి, సుల్తానాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, క్రీడల అభివృద్ధి అధికారి సురేష్, ఎస్ జి ఎఫ్ సెక్రెటరీ లక్ష్మణ్, అమిరి శెట్టి తిరుపతి, అమిరి శెట్టి రాజలింగం, కాంగ్రెస్ పార్టీ కిసాన్ సెల్ మండల అధ్యక్షులు పన్నాల రాములు, గెల్లు మధుకర్, కుమార్ కిషోర్, వ్యాయామ ఉపాధ్యాయులు పలువురు నాయకులు.క్రీడాకారులు పాల్గొన్నారు.



## శ్రీ గురుకులం స్కూల్‌లో బతుకమ్మ సంబురాలు

హుజూర్ నగర్ సెప్టెంబర్ 20 (వాయిస్ టుడే ప్రతినిధి) : హుజూర్ నగర్ పట్టణంలో శ్రీ గురుకులం స్కూల్ లో ముందస్తు బతుకమ్మ సంబురాలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో వివిధ రకాల పూలతో అలంకరించిన బతుకమ్మలతో స్కూల్ కు హాజరై అత్యంత భక్తీ శ్రద్ధలతో బతుకమ్మ ఆటలు ఆడుతూ పాటలు పాడుతూ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ప్రియాంక మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మ మన సంస్కృతీ సాంప్రదాయాలకు నిలువెత్తు నిదర్శనం అని విద్యార్థిని విద్యార్థులకు బతుకమ్మ పండుగ శుభాకాంక్షలను తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినివిద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి



## తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ సంబరాలు

### ది న్యూ స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్ర

నాగార్జునసాగర్ సెప్టెంబర్ 20 వాయిస్ టుడే ప్రతినిధి: తెలంగాణ సాంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనం బతుకమ్మ సంబరాలు అని ది న్యూ స్టాండర్డ్ స్కూల్ కరస్పాండెంట్ చంద్ర అన్నారు,శనివారం పైలన్ కాలనీలోని ది న్యూ స్టాండర్డ్ స్కూల్ లో విద్యార్థులతో కలిసి బతుకమ్మ సంబరాలను ఘనంగా నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాఠశాల సీనియర్ కరస్పాండెంట్ చంద్రశేఖర రావు హాజరై విద్యార్థులకు,ఉపాధ్యాయులకు,పట్టణ ప్రజలకు,బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు,బతుకమ్మ సంబరాలు మన సంస్కృతి సంప్రదాయాలకు ఆడపడుచుల గొప్పతనాన్ని చాటుతుందన్నారు, బతుకమ్మ సంబరాలలో తెలంగాణ ప్రజలు గొప్పగా జరుపుకుంటారని అన్నారు, అనంతరం పాఠశాల ఆవరణలో విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులు ఉపాధ్యాయులు కలిసి బతుకమ్మ సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు,ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు,లత,నాగమణి, రెహనా,శ్రీలత,లక్ష్మి,ప్రసన్న,గాయత్రి ఫ్లాశి, సుభాషిని,తదితరులు పాల్గొన్నారు.

## బోడుప్పల్లో స్వచ్ఛత హి సేవ కార్యక్రమం..!

### బహుమతులు అందజేసిన కమీషనర్ ఏ. శైలజ

వాయిస్ టుడే న్యూస్, సెప్టెంబర్ 20 బోడుప్పల్ : బోడుప్పల్ నగర పాలక సంస్థ యందు నేడు స్వచ్ఛతా హి సేవ” కార్యక్రమం నిర్వహించడం, ఈ కార్యక్రమములో భాగముగా జిల్లా ప్రభుత్వ పాఠశాల యందు జెడ్.పి.ఎచ్.ఎస్ యందు ఇట్టి కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమములో మొదటగా విద్యార్థులకు స్వచ్ఛత పైన వ్యాస రచన పోటీలు నిర్వహించడం జరిగింది. అనంతరం ప్రథమ, ద్వితీయ, తృతీయ విజేతలకు కమీషనర్ ఎ. శైలజా బహుమతులు అందచేయడం స్వచ్ఛతను పాటిస్తామని ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మున్సిపల్ స్టాఫ్ ప్రతిజ్ఞ చేయడం జరిగింది.



వాయిస్ టుడే
హైదరాబాద్
ఆదివారం, 21 సెప్టెంబరు 2025

# బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్

### నియామక పత్రాన్ని అందజేసిన జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ.

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20 : హన్మకొండ వైష్ణవి గ్రాండ్ హెూటల్ లో శుక్రవారం నిర్వహించిన బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యవర్గ సమావేశం హన్మకొండ లోని వైష్ణవి గ్రాండ్ హెూటల్ శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణానికి చెందిన డ్యాగల శ్రీనివాస్ ముదిరాజ్ ను బీసీ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షునిగా ప్రకటిస్తూ ఆ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు బైరి రవి కృష్ణ లు, డ్యాగల శ్రీనివాస్ కు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా జాజుల శ్రీనివాస్ మాట్లాడుతూ బీసీ సంక్షేమ సంఘంలో గత 15 సంవత్సరాలుగా బీసీ కులాల బలోపేతమే తన ఆయువుగా బీసీ జెండానే తన ప్రాణంగా అనునిత్యం పరితపించే పని విధానాన్ని గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా నియమిస్తున్నట్లు తెలిపారు.

ఈ సందర్భంగా డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ... జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు నన్ను గుర్తించి నాకు బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా అధికారికంగా ప్రకటిస్తూ జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనన్న చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకోవడం చాలా ఆనందంగా ఉందని డ్యాగల శ్రీనివాస్ సంతోషం వ్యక్తం చేశారు. నన్ను గుర్తించి వరంగల్ జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాజుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు



బైరి రవి కృష్ణ లకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. అదే విధంగా సహకరించిన రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్, విద్యార్థి సంఘం కేంద్ర కమిటీ సభ్యులు తాటికొండ విక్రమ్ గౌడ్, యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కురుమ, విద్యార్థి సంఘం రాష్ట్ర నాయకులు గొడుగు మహేష్ యాదవ్ రాష్ట్ర మహిళా సంఘం అధ్యక్షురాలు మనిమంజరి, ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు వడ్లకొండ వేణుగోపాల్ గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు దాడి మల్లయ్య యాదవ్, రాష్ట్ర కార్యదర్శులు పెండ్యాల రాజు, బీమగాని యాదగిరి గౌడ్, ఎస్టీ, ఎస్సీ, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గుగులోతు నర్సింహ నాయక్, విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు అరంగేట్రం నాగరాజు, భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరి రవి ముదిరాజ్, యూత్ అధ్యక్షుడు కడారి సురేష్ యాదవ్, జిల్లా కార్యదర్శులు నీలం సుధాకర్ ముదిరాజ్, కొడగాని రాజీరు, జిల్లా సహాయ కార్యదర్శి మట్ట రమేష్ యాదవ్, నర్సంపేట నియోజకవర్గ నాయకులు మేరుగు శంకర్ లింగం, చెన్నారావుపేట మండల అధ్యక్షులు బర్ల యాకయ్య, చెన్నారావుపేట మండల మహిళా అధ్యక్షురాలు బండి విజయ, నర్సంపేట పట్టణ ఉపాధ్యక్షుడు మద్దెల శ్యామ్ కుమార్ యాదవ్, నర్సంపేట పట్టణ యూత్ అధ్యక్షుడు గోపగాని నాగరాజు గౌడ్, దుగ్గొండి మండల ఉపాధ్యక్షుడు చొప్పరి భాస్కర్ ముదిరాజ్, యూత్ మండల ఉపాధ్యక్షుడు బండారి ఉదయ్ కుమార్ చెన్నారావుపేట మండల యూత్ ఉపాధ్యక్షుడు ఎగితి రాము తదితరులు పాల్గొన్నారు.



## ఆయుర్వేదం వల్ల సంపూర్ణ ఆరోగ్యం

### డాక్టర్ పి కిరణ్ కుమార్

తొర్రూరు, సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : ప్రజలు ఆయుర్వేద వైద్యం ద్వారా అవసరమైన మందులను వాడడం వల్ల ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని ఆయుర్వేద సీనియర్ వైద్యులు డాక్టర్ పాలడుగు కిరణ్ కుమార్ అన్నారు . శనివారం ఈ నెల 23న ప్రపంచ ఆయుర్వేద దినోత్సవం సందర్భంగా స్థానిక సోషల్ వెల్ఫేర్ పాఠశాలలో క్విజ్ పోటీలను నిర్వహించారు ఈ సందర్భంగా విజేతలకు బహుమతులను అందజేశారు ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ ఆయుర్వేదం పట్ల ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని కోరారు . స్థానిక ప్రభుత్వ ఆయుర్వేద హాస్పిటల్ లో ఉచితంగా పరీక్షలు నిర్వహించి వందలను అందిస్తామని ఎలాంటి సమస్య ఉన్న నేరుగా ఆసుపత్రికి రావాలని కోరారు స్థానిక విద్యార్థులకు పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులను పంపిణీ చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు సందర్భంగా విద్యార్థులకు మహిళలకు స్వశక్తి స్వస్థనారి పరివార్ అయోధ్య అనే కార్యక్రమం పై అవగాహన కల్పించడం జరిగింది. కార్యక్రమంలో స్థానిక వైద్యులు పాల్గొన్నారు

డాక్టర్ పి కిరణ్ కుమార్ సీనియర్ వైద్యాధికారి ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల తొర్రూరు ఈరోజు క్విజ్ పోటీలో విజేతలైన విద్యార్థినులకు బహుమతులు అందజేశారు. విద్యార్థినులకు ఆయుర్వేద పై అవగాహన కల్పించి వారి ఆరోగ్య సమస్యలకు ఉచిత మందులు పంపిణీ చేశారు. ఈనెల 23న దేశవ్యాప్తంగా జరుపుకోనున్న ఆయుర్వేద దినోత్సవ వేడుకల్లో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. మరొక కార్యక్రమంలో మహిళలకు బాలికలకు స్వస్థనారి స్వశక్తి పరివార్ ఆయో జన్ అనే కార్యక్రమం కింద ఆయుర్వేదం పైన అవగాహన కల్పించి వారి ఆరోగ్య సమస్యలకు ఉచిత మందులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో 51 మంది మహిళలు బాలికలు వైద్య సేవలు పొందారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీ చేపట్టాలి

### డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద 2వ రోజు బతుకమ్మ లతో నిరసన

తొర్రూరు ,సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : తొర్రూరు పట్టణ కేంద్రంలోని గోపలగిరి రోడ్డులోని రెండు పడకగదుల ఇండ్ల పంపిణీకై ఇల్లు లేని నిరుపేదలు ఎదురుచూస్తున్నారని సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బొల్లం అశోక్, ఎండి యాకూబ్ లు అన్నారు. శనివారం రెండు పడక గదుల ఇండ్ల వద్ద 2వ రోజు సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ఇండ్లు లేని నిరుపేద మహిళలు బతుకమ్మలతో నిరసన తెలిపారు. ఈ నిరసన కార్యక్రమ అనంతరం సిపిఎం టౌన్ కార్యదర్శి కొమ్మనబోయిన యాకయ్య అధ్యక్షతన సమావేశంలో ముఖ్య అతిథులుగా హాజరైన బొల్లం అశోక్ ఎండి యాకూబ్ లు మాట్లాడుతూ గోపులగిరి రోడ్డులోని డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల నిర్మాణాలు పూర్తయి మూడు సంవత్సరాలు దాటితున్నప్పటికీ వాటిని పంపిణీ చేయకుండా గత ప్రభుత్వం ఇల్లు లేని నిరుపేదలను మోసం చేసిందని ప్రస్తుత ప్రభుత్వాన్ని గెలిపించి రెండు సంవత్సరాలు అవుతున్నప్పటికీ ఆ ఇండ్లను పంచకుండా కాలయాపన చేయడం సరికాదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. గత వంద రోజుల క్రితం 45 రోజుల గడువు కోరిన అధికారులు నేటికీ వంద రోజులు దాటిందని పంపిణీ చేయకుండా అధికారులు కూడా రాజకీయ నాయకులు చేసిన వాగ్దానాలే చేస్తున్నారని విమర్శించారు. ఇప్పటికైనా స్థానిక శాసన సభ్యురాలు స్పందించి ఇల్లు లేని నిరుపేదలకు దసరా లోపు ఇండ్లు పంచాలని కోరారు. లేనియెడల దసరా రోజు ఇండ్లలోకి వస్తామని చెబుతున్న మాటను మేము నిజం చేసి చూపిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు దొనక దర్గయ్య, జమ్ముల శ్రీనివాస్, దొమ్మటి సోమయ్య, ఇండ్లు లేని పేదలు కుర్ర వరలక్ష్మి, శోభారాణి, అమీనా, శ్రీలత, ధర్మన్న, గడ్డల సాయిలు తదితరులు పాల్గొన్నారు.



## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

తొర్రూరు , సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : తొర్రూర్ రూరల్ మండలం లోని అమ్మపురం గ్రామంలో శనివారం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదినాన్ని పురస్కరించుకొని సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2వరకు చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని గ్రామంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం పరిశుభ్రం చేయడానికి రూరల్ అధ్యక్షులు గట్టు రాంబాబు గౌడ్ ఆధ్వర్యంలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు పల్లె కుమార్,రంగు రాములు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా వారు సంయుక్తంగా మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా బీజేపీ చేపట్టిన సేవా పక్షోత్సవాల లో భాగంగా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందని దీనిలో భాగంగానే ఈ రోజు స్వచ్ఛ భారత్ చేపట్టడం జరిగింది అని తెలిపారు. నరేంద్ర మోడీ ప్రధానిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత మొట్టమొదటిగా స్వచ్ఛ భారత్ పథకం ద్వారా ధేశ వ్యాప్తంగా 12 కోట్ల మరుగుదొడ్లు నిర్మించి మహిళల ఆత్మ గౌరవాన్ని నిలబెట్టడం జరిగింది అని,స్వచ్ఛ భారత్ కార్యక్రమం లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొంటూ తమ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటూ తమ ఆరోగ్యాన్ని రక్షించేందుకు చైతన్య వంతంగా ఉపయోగించుకుంటున్నారు అని తెలిపారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ నివేదిక ప్రకారం భారత్ లో స్వచ్ఛ భారత్ అమలు తర్వాత పారిశుద్య చర్యల వల్ల అనేక అంటురోగాలు, విషజ్వరాలు చాలా తగ్గిపోయిందని నివేదిక అందించిందని తెలిపారు. ఈకార్యక్రమంలో తొర్రూర్ అర్బన్ అధ్యక్షులు పైండ్ల రాజేష్ జిల్లా నాయకులు బొచ్చు సురేష్ , మండల ఓబీసీ మోర్చా అధ్యక్షుడు గుండా సురేష్, బూత్ కమిటీ అధ్యక్షులు సిరిపాటి విశాల్, గంధం శ్రీరాములు, కిన్నెర మహేందర్ , కార్యకర్తలు ,హిందూ బంధువులు పెద్ద సంఖ్యలో హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.




## ఫెడరేషన్ పేరును బదనాం చేస్తే సహించేది లేదు..

### టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20: తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం శనివారం దేశాయిపేటలో ఫెడరేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు పాలడుగుల సురేందర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశాన్ని ఉద్దేశించి వరంగల్ జిల్లా అధ్యక్షులు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా మూడవ మహాసభలు 5 జూలై 2025 న పోచం మైదాన్ లోని కెమిస్ట్రీ భవన్లో రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య రాష్ట్ర జాతీయ కమిటీ నాయకుల సమక్షంలో ఘనంగా నిర్వహించి నూతన జిల్లా కమిటీని ఎన్నుకున్నారు. కానీ ఇటీవల ఒకే దినపత్రికకు చెందిన కొంతమంది విలేకరులు గత వారం రోజులుగా టిడబ్ల్యూజేఎఫ్ నూతన కమిటీ ఎన్నిక అంటూ జిల్లా అధికారులను ప్రజాప్రతినిధులను విలేకరులను తప్పుదారి పట్టిస్తున్నట్లు సమాచారం. అలాంటి వారిని నమ్మకూడదని సహకరించవద్దని అయన విజ్ఞప్తి చేశారు. ఒకవేళ వారు జిల్లా కమిటీ వేసుకున్న ఆ కమిటీకి ఎటువంటి గుర్తింపు ఉండదని ఆ కమిటీ చెల్లదని రాష్ట్ర అధ్యక్షులు ప్రకటించిన విషయాన్ని గుర్తు చేస్తున్నాము. ఆ కమిటీ చెల్లదని కమిటీ పై చర్యలు కూడా తీసుకుంటామని రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య ప్రకటించిన విషయాన్ని గమనించగలరు. ఈ సమావేశంలో టి డబ్ల్యూ జేఎఫ్ కార్యదర్శి బొట్ల స్వామి దాస్ ఉపాధ్యక్షులు వెల్ది రాజేందర్, సహాయ కార్యదర్శి బావండ్లపెల్లి కిరణ్ కుమార్ రాంపల్లి శ్రీనివాస్ కార్యవర్గ సభ్యులు పెండెల శ్రీనివాస్,సతీష్,ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా బొడ్డెమ్మ పండుగ సంబరాలు...

మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ వాయిస్ టుడే : మండలంలోని బీరప్ప నగర్ కాలనీలో బొడ్డెమ్మ వేడుకలు మహిళలు పిల్లలు అందరూ కలిసి అత్యంత భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహిస్తున్నారూ. మహిళలు ఎప్పుడు అని ఎదురు చూసే ఈ బొడ్డెమ్మ పండుగ బతుకమ్మ పండుగకు తొమ్మిది రోజుల ముందు వస్తుంది.. బొడ్డెమ్మ పండుగను కన్నెపిల్లలు మహిళలు సాయంత్రం సమయంలో పుట్టమట్టిని తీసుకొచ్చి 9 దొంతరలు, లేదా ఐదు లేదా మూడు అమ్మవారి ప్రతిరూపంగా (గద్దెలు) భావించి, పేర్చి తయారుచేసి ఎర్ర మట్టితో అలికి పసుపు కుంకుమ పూలతో అలంకరించి గౌరీ దేవి రూపంలో అమ్మవారికి తొమ్మిది రోజులు పాటు ఆటపాటలతో భక్తిశ్రద్ధలతో కోలాటాలతో నిర్వహిస్తారు. ఇది మహిళలు తమ సంస్కృతి సాంప్రదాయాలను గుర్తుంచుకోవడానికి, ఆనందించుకోవడానికి, ఒక వేదికగా అందిస్తుంది.

## వరంగల్ మాజీ డీఈవో పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసును వెంటనే నమోదు చేయాలి

### – వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ మానిటరి కమిటీ మెంబర్, పాలకుర్తి విజయ్ కుమార్.

వరంగల్ ( వాయిస్ టుడే ) సెప్టెంబర్ 20 : వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ మరియు మానిటరింగ్ సెల్ సమావేశం జిల్లా చైర్మన్ జిల్లా కలెక్టర్ సత్య శారద అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఎస్సి ఎస్ టి విజిలెన్స్ మానిటరీ కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ మాట్లాడుతూ విద్య సదస్సు లో అందరి ముందు యం ఈ ఓ సుజన్ తేజను కులం పేరుతో దూషించిన మాజీ జిల్లా విద్యాశాఖ అధికారి మామిడి జ్ఞానేశ్వర్ పై తక్షణమే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి ఉద్యోగం నుంచి తొలగించాలని కమిటీ సభ్యుడు పాలకుర్తి విజయ్ కుమార్ కోరారు. మామిడి జ్ఞానేశ్వర్ వరంగల్ జిల్లాలో పని చేసిన సమయంలో గత నెల 12,న విద్యా సదస్సుపై “జూమ్ మీటింగ్” ఏర్పాటు చేసిన సందర్భంలో ఎ. యం. ఓ. సుజన్ తేజ డి.ఇ.వో తో చర్చించుచుండగా, తక్కువ జాతికి చెందిన నువ్వు జేబులోకి పచ్చ ఇంక్ పెన్ను రాగానే లెక్కచేయకుండా నాకే ఎదురు సమాధానం చెప్పుతావా అంటూ కోపోద్రేకంలో అసభ్య పదజాలం వాడుతూ, కులం పేరుతో దూషించి అందరి ముందు అవమాన పరించినారు. ఈ విషయం గురించి డి.ఇ.వో. జ్ఞానేశ్వర్ పై స్థానిక పోలీసు స్టేషన్ సుబేదారిలో అలాగే జిల్లా కలెక్టర్ కి తేది. 12.08.2025 రోజున ఫిర్యాదు చేయడం జరిగింది. అఖిలపక్ష ఉపాధ్యాయ సంఘాలు కూడా డి.ఇ. ఓ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేయడం జరిగింది. కాని నేటికి అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు, కేసు నమోదు చేయలేదు.

## పనిభారం తగ్గింపుకై ఛలో ఎస్పిడి ఆఫీస్



తొర్రూరు, సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కస్తూరిబా గాంధీ స్కూల్స్ అండ్ కాలేజీలలో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పని భారం తగ్గించాలని యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. కస్తూరిబా గాంధీ స్కూల్స్ లో పనిచేస్తున్న నాన్ టీచింగ్ సిబ్బంది పని భారం తగ్గించాలని ఈనెల 22న చలో స్కూల్ ఎడ్యుకేషన్ కమిషనరెట్ (ఎస్పిడి)ఆఫీస్ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన అన్నారు. డివిజన్ కేంద్రం తొర్రూర్ కస్తూర్బా స్కూల్ సిబ్బందితో నేడు కరపత్రాన్ని విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జీవో నెంబర్ 60 ప్రకారం నాన్ టీచింగ్ సిబ్బందికి వేతనాలు అందించాలని కోరారు. అతి తక్కువ వేతనాలతో అధిక పని చేస్తూ కృంగిపోతున్న కార్మికులను పట్టించుకోరా అని అన్నారు. పెట్టి చాకిరి చేయించుకుంటున్న సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పును ఎందుకు అమలు చేయరని ప్రశ్న వేశారు. అదనపు పని భారంతో ఆరోగ్యాలు దెబ్బతింటున్న సిబ్బందికి పిఎఫ్ ఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. చాలిసాలుగా జీతాలతో పని చేస్తున్న కార్మికులు కష్టాలు భరించలేక ఉద్యోగాలు వదిలి పారిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం కస్తూర్బా గాంధీ మోడల్ స్కూల్లో పనిచేస్తున్న పెద్ద ఎత్తున హాజరై సెప్టెంబర్ 22 నిరసన కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టి యు సి ఐ తొర్రూర్ ఏరియా కమిటీ అధ్యక్షులు ఎండీ షరీఫ్ తో పాటు యూనియన్ జిల్లా అధ్యక్షులు విమల సభ్యులు విజయ, జ్యోతి ,రజిత ,పద్మ, కవిత , అనసూయ,స్వరూప, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ...బతుకమ్మ ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో...

**పూలవనంగా మారనున్న తెలంగాణ...**

**తెలంగాణ పల్లెల్లో బతుకమ్మ పండుగ సందడి...**

**నేటి నుండి బతుకమ్మ పండుగ వేడుకలు ప్రారంభం...**

తొర్రూరు, సెప్టెంబర్ 20 వాయిస్ టుడే : బతుకమ్మ...బతుకమ్మ... ఉయ్యాలో... బంగారు గౌరమ్మ ఉయ్యాలో... నేటి నుండి తొమ్మిది రోజులపాటు ఈ బతుకమ్మ పాటలతో తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పల్లెలు, పట్టణాలు అనే తేడా లేకుండా బతుకమ్మ ఆటలు, పాటలతో మారుమోగనున్నాయి. తెలంగాణ ప్రాంత ప్రజలకు ప్రధానంగా మహిళలు, ఆడపడుచులకు అత్యంత ప్రీతిపాత్రమైన బతుకమ్మ పండుగ వేడుకలు ఆదివారం నుండి ప్రారంభం కానున్నాయి. తెలంగాణ వారసత్వానికి సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రధాన ఆకర్షణగా నిలిచే బతుకమ్మ పండుగ వేడుకలను ముందు తరాలకు అందిస్తూ తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలు, గ్రామాల్లో ఆదివారం ఎంగిలిపూల బతుకమ్మ



కార్యక్రమంతో ఘనంగా బతుకమ్మ వేడుకలు ప్రారంభం కానున్నాయి. మహాలయ అమావాస్య రోజున ఎంగిలిపూల బతుకమ్మ తో మొదలయ్యే ఈ బతుకమ్మ పండుగ వేడుకలు తొమ్మిది రోజులపాటు అత్యంత ఘనంగా కొనసాగి సద్దుల బతుకమ్మ వేడుకలతో ఘనంగా ముగుస్తాయి. తెలంగాణ ప్రాంతంలో మహిళలు బతుకమ్మ పండుగ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించుకోవడం గత కొన్ని తరాలుగా ఆనవాయితిగా వస్తున్నది. బతుకమ్మ సంబరాల్లో భాగంగా మహిళలు ప్రకృతిలో లభించే వివిధ రకాల తీరొక్క పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి సుందరంగా అలంకరిస్తారు. ఆదివారం నుండి తొమ్మిది రోజులపాటు బతుకమ్మ వేడుకల్లో భాగంగా గ్రామాల్లోని దేవాలయాలు, పెద్ద చెరువుల వద్ద మహిళలలంతా పెద్ద సంఖ్యలో బతుకమ్మలు చేత పట్టుకుని బతుకమ్మ పాటలు పాడుతూ కోలాటాలతో సందడి చేస్తారు. బతుకమ్మ ఆటలు అనంతరం తాము అందంగా అలకరించి తీసుకువచ్చిన బతుకమ్మలను ఎంతో భక్తి శ్రద్ధలతో, సంప్రదాయబద్ధంగా చెరువుల్లో నిమజ్జనం చేసిన అనంతరం ఆనందోత్సాహాలతో ఇండ్లకు చేరుకుంటారు.